بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

**సంపాదకులు:** సయ్యద్ రసూల్ నియాజ్

**ఉపసంపాదకులు:** ముహమ్మద్ అక్బర్

# బదర్

వార పత్రిక

Weekly

BADAR

Qadian

Telugu

సంపుటి 6

సంచిక 08

వార్షిక చందా 500/-రూ॥

www.akhbarbadrqadian.in

**25 ఫిబ్రవరి 2021, 12 రజబ్ 1442 హి.ఖ, 25 తబ్లీఘ్ 1400 హి.శ.**

## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనాల కొరకు, వారి ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా హుజూర్ ను అనుక్షణం రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్).*

اَللّٰهُمَّ اَيِّدْ اِمَامَنَا بِرُوْحِ الْقُدُسِ
وَبَارِكْ لَنَا فِيْ عُمُرِهٖ وَاَمْرِهٖ

## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

وَالَّذِیۡنَ اٰمَنُوۡا بِاللّٰہِ وَرُسُلِہٖ
وَلَمۡ یُفَرِّقُوۡا بَیۡنَ اَحَدٍ مِّنۡہُمۡ
اُولٰٓئِکَ سَوۡفَ یُؤۡتِیۡہِمۡ اُجُوۡرَہُمۡ

అనువాదం: అల్లాహ్‌ను, అతని ప్రవక్తలను విశ్వసించి వారిలో ఎవరి మధ్య భేదమును పాటింపని వారికే అతడు తప్పక ప్రతిఫలమును ప్రసాదించును. (నిసా: 153).

## ప్రపంచం నుండి చెడు అలవాట్లను, చెడు గుణాలను దూరం చేయుటకు ప్రయత్నిస్తున్న ఇస్లాం ధర్మము అలాంటి పరిస్థితులు ఎదురైనచో ఎక్కువ వివాహంలను చేసుకొనుటకు అనుమతి నిచ్చినచో ఆరోపణ లెందుకు?. ఉపదేశము: హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం

ఇస్లాం ధర్మము అనేక మంది మహిళలను వివాహం చేసుకొనుటకు అనుమతి ఇచ్చినదని బహు భార్యత్వంపై ఆరోపణలు చేస్తుంటారు. కావున ఒకరి కంటే ఎక్కువ మహిళలను తప్పకుండా వివాహం చేసుకొమ్మని పవిత్ర ఖుర్ఆన్ తెల్పుచున్నట్లుగా మాకు చూపించు సహసవంతుడు, ధైర్యవంతుడు ఎవరైన ఉన్నారా?. అం ఇదొక సత్యం, మానవ స్వాభావికతకు అనుగుణమైన ఆంశమేమనగా, సాధారణముగానే అధికులకు ఒకరి కంటే ఎక్కువ మహిళలను వివాహం చేసుకొని అవసరం ఏర్పడుతుంది. ఉదా॥ ఒక మహిళ అంధురాలైనచో, లేదా ఏదేని శాశ్వత అనారోగ్యానికి గురై ఇంటి బాధ్యతలను నిర్వర్తించలేని స్థితిలో ఉన్నచో , ఆ మహిళ భర్త ఆమేపై ఉన్న ప్రేమాభిమానాల వలన ఆమేను వదిలివేయకుండా ఉన్నప్పుడుగాని, లేదా గర్భాశయ జబ్బులకు గురై భర్త అవసరాలను తీర్చలేని స్థితిలో ఉన్నప్పుడు రెండవ వివాహానికి అనుమతి లభించనిచో ఆ కారణంగా సమాజంలో వ్యభిచారం, దుష్టత్వం వ్యాపించదా?. కావున ఒకవేళ ఏ ధర్మశాస్త్రమైన లేదా ధర్మమైన బహు భార్యత్వమును నిషేదించినచో నిశ్చయముగా ఆ ధర్మము వ్యభిచారంను, దుష్టత్వమును ప్రోత్సహించినట్లు అవుతుంది కదా?. కాని ప్రపంచం నుండి చెడు అలవాట్లను, చెడు గుణాలను దూరం చేయుటకు ప్రయత్నిస్తున్న ఇస్లాం ధర్మము అలాంటి పరిస్థితులు ఎదురైనచో ఎక్కువ వివాహంలను చేసుకొనుటకు అనుమతి నిచ్చినచో ఆరోపణ లెందుకు?. అదే విధముగా సంతానం లేనివారు, సంతాన విషయంలో అనేక కుటుంభాలలో చాలా గొడవలు జరుగుతుంటాయి. చివరికి రక్తపాతం వరకు పరిస్థితి చేరుకుంటుంది. ఇలాంటి పరిస్థితులలో ఒకరి కంటే ఎక్కువ వివాహాలను చేసుకొని సంతానంను పొందవచ్చును. కొన్ని సందర్భాలలో కొంత మంది పుణ్యాత్మురాల్లు స్వయముగా తమ భర్తలకు మరల వివాహం చేసుకొనుటకు అనుమతిని ఇస్తారు. కావున పరిశీలనదృష్టితో చూసినచో ఈ సమస్యలో అనేక వాస్తవాలు మన ముందుకు వస్తుంటాయి. కావున ఈ అంశంపై ఆరోపణలు చేయుటకు క్రైస్తవులకు ఏ మాత్రం హక్కు లేదు. ఎందుకనగా వారి పూర్వికులు మరియు దైవాంశసంభోదితులు, ప్రవక్తలు స్వయముగా హజ్రత్ మసీహ్ అలైహిస్సలాం పూర్వికులు కూడ మూడు వందలు, ఏడు వందల వివాహాలు చేసుకున్నట్లు గలదు. ఒకవేళ అలాంటి వారిని దుష్టులు, దుర్మార్గులు అని దూషించినచో మరి వారిపై అవతరించిన దైవ వాణి దైవవాణియే అని ఎలా నిరూపిత మవుతుంది? అని ప్రశ్నించినచో వారికి సమాధానం ఇవ్వడానికి చాలా కష్టమవుతుంది....

అదే విధముగా ఇతర సమస్యలు అనగా బానిస వ్యవస్థ, జిహాద్ వంటివి వాటిపై ఆరోపణలు చేయడం కూడ సరికాదు. ఎందుకనగా తౌరాత్‌లో ఇలాంటి యుద్ధాలను గూర్చి చాలా వివరముగా పొందుపర్చడం జరిగింది. కాని వాస్తవానికి ఇస్లాం కేవలం ఎదురు దాడులతో కూడిన యుద్ధాలను మాత్రమే చేసింది. అవి కూడ కేవలం 10 సంవత్సరాల సమయంలోనే ముగిసి పోయాయి. ఇలాంటి వ్యవస్థలను వారి గ్రంథాల నుండి కూడ నిరూపించగలనని నేను ఖచ్చితముగా తెల్పుచున్నాను. అదే విధముగా అన్ని అంశాల సత్యనిదర్శనాలు పవిత్ర ఖుర్ఆన్‌లో ఉన్నాయని కూడ నేను వాగ్దానం చేయగలను.

## మనస్సును సంస్కరించుకోకుండా ఆచరించు విశ్వాసరహిత ఆచరణలు వ్యర్థమైనవే.

మానవుడు కొన్ని సార్లు ప్రజల భయంతో కూడ మంచి పనులు చేస్తుంటాడు. అంతేగాని ప్రజల భయంతో మానవులు తమ ఆలోచనలను మార్చుకోవడం ఎక్కడ జరుగదు. మనస్సుపై ఇతరుల ప్రభావం ఉండదు. శక్తి వంతమైన చక్రవర్తుల ఆధిపత్యం కన్న మనస్సు శక్తి వంతమైనది. కావున ఇతరుల ప్రమేయమే లేని వస్తువును అల్లాహ్ తాలా మార్గదర్శనమునకు మాధ్యమును చేశాడు.

బిఈమానిహిం అని పలుకుచూ విశ్వాసానికి అనుగుణముగానే ప్రతిఫలం ఉంటుందని చెప్పడం జరిగింది. అనగా బాహ్యాముగా ఆచరించు పనులు ఇద్దరు వ్యక్తులకు సమానముగా ఉన్నప్పటికి ఆ పనుల వెనుక ఉన్నటువంటి స్వచ్ఛత, స్వాభిమానం వలన ఆ ప్రతిఫలంలో వ్యత్యాసం ఉంటుంది. ఇది కూడ ఒక బలమైన ఆంశం. అం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒకసారి ఇలా తెలిపారు: అతని మనస్సులో ఉన్న విశ్వాసం వలన అబూబకర్‌కు మీపై ప్రాధాన్యత లభించినది. సాధారణముగా మనం ఒక వ్యక్తిని ఎక్కువగా నమాజ్‌లు సల్పుచుండగాచూస్తుంటాము, కాని అల్లాహ్ తాలా అనుగ్రహాన్ని అతడు కాకుండా మరోక వ్యక్తిని పొందడంను చూస్తుంటాము. అందుకు కారణం అతని మనోస్థితి. కావున స్వచ్ఛమైన పవిత్రత, స్వచ్ఛతలు ఉన్నవారు కొద్ది మేరకు ఆచరించినను అధిక ప్రయోజనాలను పొందగల్గుతారు. ఒక విధముగా చూసినచో ఆ వ్యక్తి అన్ని పనులు కూడ ఆరాధనలో భాగంగా నిలుస్తాయి. ఎందుకనగా అతడు బాహ్యాముగా ప్రపంచానికి కనిపించే విధముగా ఆచరించు ఆచరణలు కూడ దేవుని ప్రీతికై ఉంటాయి. అతని ప్రతి ఆచరణ మానవజాతి మనుగడకు ప్రయోజనకరముగా ఉంటుంది. (తఫ్సీరే కబీర్ 3, పుట 34).

## ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం బోధనలు

### అం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి వివిధ కథనములు:

(1097) హజ్రత్ ఆమిర్ బిన్ రబిఅ రజియల్లాహు తాలా అన్‌హు ఇలా ఉల్లేఖించారు: రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ ఒంటెపై నఫిల్ నమాజ్‌ను సల్పుచుండగా హజ్రత్ ఆమిర్ రజి చూశారు. ఆ క్రమంలో హుజూర్ (స) (రుకూ మరియు సజ్దాలను) తలతో సంజ్ఞలను చేసివారు. ఒంటె ముఖము ఎటువైపు ఉంటే అటువైపే ముఖము పెట్టేవారు. కాని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఫర్జ్ నమాజ్‌లను మాత్రం అలా సలుపేవారు కాదు.

(1120) హజ్రత్ ఇబ్నే అబ్బాస్ రజియల్లాహు అన్‌హు ఇలా ఉల్లేఖించారు: దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం రాత్రి వేళ తహజ్జుద్ నమాజ్ సల్పుటకు మేల్కొన్నప్పుడు ఈ దుఆ చేసేవారు.

اَللّٰهُمَّ لَكَ اَسْلَمْتُ وَبِكَ آمَنْتُ
وَعَلَيْكَ تَوَكَّلْتُ وَاِلَيْكَ اَنَبْتُ وَبِكَ
خَاصَمْتُ وَاِلَيْكَ حَاكَمْتُ فَاغْفِرْلِيْ مَا
قَدَّمْتُ وَمَا اَخَّرْتُ وَمَا اَسْرَرْتُ وَمَا اَعْلَنْتُ
اَنْتَ الْمُقَدِّمُ وَاَنْتَ الْمُؤَخِّرُ لَا اِلٰهَ اِلَّا اَنْتَ
اَوْلَا اِلٰهَ غَيْرُكَ

అనగా: ఓ అల్లాహ్ ! నేను నీ సన్నిధిలో నా మెడను వంచాను, నిన్నే విశ్వసించాను, నీపైనే నమ్మకాన్ని పెంచుకున్నాను, నీ ముందే మోకరిల్లుచున్నాను, నీ కోసమే నేను ఈ బాధ్యతను వహిస్తున్నాను, నీ సన్నిధి నుండే తీర్పును ఆశిస్తున్నాను. గతంలో, నేటి రోజులలో నేను చేసిన తప్పులకు నన్ను మన్నించుము, నేను దాచిన పెట్టిన తప్పులను, బహిర్గతం చేసిన తప్పులను కూడ మన్నించుము. నీవే ముందుకు నడిపించు వాడవు, నీవే వెనుకకు పంపించు వాడువు. నీవు తప్ప మరే ఆరాధ్య దైవం లేదు. (మరల ఇట్లన్నారు) నీవు కాకుండా మరే ఆరాధ్యదైవం లేదు. (సహి బుఖారి , సంపుటి 2, కితాబుల్ తహజ్జుద్ పుట 510).

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

لَا اِلٰہَ اِلَّا اللّٰہُ مُحَمَّدٌ رَّسُوْلُ اللّٰہِ

ప్రియ పాఠకులారా! మన ప్రియ ప్రవక్త, ఇహ పర లోకాల నాయకులు ఖాతమున్నబియ్యీన్ హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ద్వారా ధర్మ శాసనం సంపూర్ణమైనదని అల్లాహ్ తాలా తెలుపుచున్నాడు.

అనువాదం: నేడు మీ ధర్మమును మీ కోసం సంపూర్ణము చేసినాను, మీ పై నా అనుగ్రహమును పూర్తి చేసినాను. మరియు మీ కొరకు ఇస్లాం ధర్మమును ఎన్నుకున్నాను. (అల్ మాయిదా-4)

ముహబ్బత్ సె గాయల్ కియా ఆప్ నె,
దలాయిల్ సే గాయిల్ ఖాయిల్ కియా ఆప్ నె.
జహాలత్ కో జాయిల్ కియా ఆప్ నె,
షరియత్ కో కామిల్ కియా ఆప్ నె.
బయాన్ కర్‌దియే సబ్ హలాల్ వ హరామ్,
అలైకస్సలాతు అలైకస్సలాం.

అనగా: మీరు ప్రేమతో గాయ పర్చినారు- ఆధారాలతో అంగీకరింప జేసినారు.

దుర్మార్గాన్ని అంతం చేసినారు - ధర్మ శాషనాన్ని పూర్తి చేసినారు.

ధర్మ సమ్మతమేదో, అసమ్మతమేదో వివరించినారు- మీ పై శాంతి, శుభములు వర్షించు గాకా!

ఈ విధముగా హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం తో ధర్మ శాసనం సంపూర్ణమైనది. మరియు ధర్మ శాసన ప్రచారాన్ని పూర్తి చేసి, ఇస్లాం ధర్మ విజయ శుభవార్తను అందిస్తూ అల్లాహ్ తాలా ఈ విధముగా తెల్పుచున్నాడు.

అనువాదం: ఆయనే, తన ప్రవక్తకు మార్గదర్శకత్వాన్ని, సత్య ధర్మాన్ని అనుగ్రహించి దానిని సర్వ ధర్మములపై ( అన్ని రంగాలపై) ఆధిక్యత నిచ్చే ధర్మముగా నిలిపినాడు. ఈ చర్యను బహు దైవారాధికులు హేవగించుకున్నా కూడ?.

అనువాదము: ఆయనే తన ప్రవక్తను మార్గదర్శకత్వంతో, సత్య ధర్మముతో పంపి, దానిని సర్వ ధర్మాలపై ( అన్ని రంగాలలో) ఆధిక్యత నిచ్చే ధర్మముగా పంపినాడు. అందుకు సాక్షి అల్లాహ్‌యే చాలును.

పై సూక్తులలో ఇస్లాం విజయ శుభవార్త ఉందని, అది హజ్రత్ ఇమాం మహ్దీ అలైహిస్సలాతు వస్సలాం ద్వారా పూర్తి కావలసి యున్నదని పవిత్ర ఖుర్‌ఆన్ విశ్లేషకుల ఏకాభిప్రాయము.

(తఫ్సీర్‌మజ్మఉల్ బయాన్ ఫీ తఫ్సీరుల్ ఖుర్‌ఆన్, సంపుటి 5, పుట 24)

పై భవిష్యవాణి ప్రకారం ఈ చివరి కాలంలో ఖాదియాన్ వాస్తవ్యులైన హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ (అ) అల్లాహ్ తాలా నుండి సువార్థ నందుకొని, ఇమాం మహ్దీ, మసీహ్ మౌవూద్‌గా ప్రకటన చేసినారు. వారు ఇట్లు తెల్పిరి:

" నన్ను పంపిన అల్లాహ్ తాలాపై ప్రమాణము. ఆయనపై అబద్ధాన్ని అంటగట్టుట శాపగ్రస్తుల పని. ఆయనే నన్ను మసీహ్ మౌవూద్‌గా పంపినాడు. నేను పవిత్ర ఖుర్‌ఆన్ సూక్తులను విశ్వసించునట్లుగానే నాపై అవతరించిన దైవ వాణిని కూడ అణువంత సంకోచం లేకుండా విశ్వసిస్తున్నాను. నా ద్వార బహిర్గతమవుతున్న నిరంతర చిహ్నాలతో దాని సత్యము బహిర్గతమైనది. మరియు అల్లాహ్ తాలా తన దైవ వాణిని హజ్రత్ మూసా (అ), హజ్రత్ ఈసా (అ), మరియు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంపై అవతరింప జేసినట్లుగానే నా పై కూడ అవతరింప జేసినాడని అల్లాహ్ గృహములో నిలబడి ప్రమాణం చేసెదను. (ఏక్ గల్తికా ఇజాల, (ఒక సవరణ) పుట 6.)

కావున పవిత్ర ఖుర్‌ఆన్, హదీస్, భవిష్యవాణుల ప్రకారం హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) **యుహిద్దీన వ యుఖీము షరియ్యహ్** (అనగా ధర్మ పునరుద్ధరణ, శాసన పున: స్థాపన) కై అత్యధిక వాద ప్రతి వాదనలు, దైవ తీర్పులు, చమత్కారాలు, ప్రచరణలతో, అసత్య ధర్మాలపై ఇస్లాం విజయ పరంపరను ప్రారంభించారు. కావున సర్వ ధర్మ సమ్మేళనము కూడ వాటిలోని ఒక భాగమే. ఈ సభలతో ప్రపంచ సర్వ ధర్మముల వేదికపై ఇస్లాంకు విజయము నందించి, హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) గొప్ప విజయమును సాదించిరి.

సభల నిర్వాహణకు కారణం: ఈ సభ నిర్వాహణకు స్వామి సాదు శివగన్ చందర్ అనే ఒక హిందువు పూనుకున్నాడు. వీరికి బాల్యము నుండే ధర్మము పట్ల చాలా ఆసక్తి ఉండేది. ఫలితముగా కొంత కాలం వరకు ఉద్యోగం చేసి మరల సాధువుగా జీవనం ప్రారంభించి, గుజరాత్‌కు చెందిన ఒక సాధువు వద్ద ఆశ్రయం పొందాడు, అతడి ఆదేశం మేరకు వీరు హిందువులలోని కాయిస్థ్ జాతి సంస్కరణకై మూడు, నాలుగు సంవత్సరాలు సేవలందించిరి. చివరికి 1892లో సర్వ ధార్మికులు ఒక చోట ఏకం కాకుండా ఎలాంటి ప్రయోజనం చేకూరదని భావించి,వారు ఒక ధార్మిక సభను నిర్వహించాలని నిశ్చయించుకొనిరి. ఇందులో భాగంగానే ప్రథమ సభను వారు అజ్మీర్‌లో నిర్వహించిరి. ఆ తరువాత 1896లో లాహోర్‌లో రెండవ సభను నిర్వహించ తలచి ఏర్పాట్లను ముమ్మరం చేసిరి.

(నివేదిక: జల్సా-ఎ- మజ్‌హబ్ ఆజమ్ , పుట 253-254, ప్రచురణ మత్బూఆ సిద్దీఖి, లాహోర్. 1897)

సభ నిర్వాహణ కొరకు ఏర్పాట్లు: సభ నిర్వాహణ, విస్తృత ఏర్పాట్లకై స్వామి గారు ఒక కమిటీని ఏర్పాటు చేసిరి. లాహోర్ హైకోర్టు చీఫ్ సెక్రటరీ లాల ధన్‌పత్ రాయ్, బి.ఏ, ఎల్. ఎల్.బి మరియు మాస్టర్ దుర్గా ప్రసాద్‌లను ఆ కమిటీకి అధ్యక్షులుగా నియమించిరి. మరియు ఈ క్రింది 5 ప్రశ్నలను ఎంచుకున్నారు.

1) మానవుని భౌతిక, నైతిక మరియు ఆధ్యాత్మిక స్థితిగతులు.

2) మానవుని జీవితానంతరం స్థితిగతులు.

3) ప్రపంచములో మానవుని జీవిత ముఖ్యోద్దేశము లేమిటి?. మరియు అవి ఎలా పూర్తి అవును?.

4) ఇహ, పర లోకాల కర్మల ప్రభావమేమిటి?.

5) వివేక, విజ్ఞాన సాధనకు మార్గాలేవి?.

ఈ సభ నిర్వాహణకు 1896 డిసెంబర్, 26,27,28 తేదీలను ఎంచుకున్నారు. ఈ సభకై ఇస్లాం సేవ సమితి లాహోర్ హైస్కూల్ ప్రాంగణమును ఎంచుకున్నారు.

(తబ్లీగ్ రిసాలత్ సంపుటి 5, పుట 77)

సభ నిర్వాహణ కార్యక్రమాలకై ఆరుగురు సభ్యులు గల ఒక కమిటీని ఎన్నుకున్నారు. వారి పేర్లు ఇలా గలవు.

1) రాయ్ బహదూర్ ఫర్‌తూర్ చందర్, పంజాబ్ ప్రధాన హైకోర్టు న్యాయమూర్తి.

2) ఖాన్ బహదూర్ షేక్ ఖదా బక్ష్ సియాల్ కోర్టు న్యాయమూర్తి.

3) రాయ్ బహదూర్ పండిత్ రాధాకృష్ణ. న్యాయ స్థాన ప్రధాన ప్లీడర్, జమ్ము రాష్ట్ర మాజీ గవర్నర్.

4) హజ్రత్ మౌల్వీ హకీం నూరోద్దీన్. రాజ వైద్యులు.

5) రాయ్ బహదూర్ భవానిదాస్ ఎం.ఏ, అదనపు తనిఖీ అధికారి జమ్ము.

6) సర్దార్ జవహర్ సింగ్ లాహోర్ గారు. లాహోర్ కాల్సా కళాశాల కార్యదర్శి.

(నివేదిక: సర్వ ధర్మ సమ్మేళనం. జల్సాయే ఆజమే మజ్‌హబ్ పుట 2)

కాన్ఫరెన్స్ ప్రకటణ:

స్వామి శివగాన్ చంద్‌గారు కమిటీ వైపు నుండి సమస్త ముస్లిం ప్రజలను, క్రైస్తవులను, ఆర్యులను ఉద్దేశించి ప్రకటన చేస్తూ, వారి వారి ధర్మాల ప్రఖ్యాత పండితులను ఈ సభలో తప్పక పాల్గొని వారి వారి ధర్మ విశిష్టతలను తెలుపవలెనని కోరినారు. కావున వారు ఇలా పేర్కొన్నారు. " సర్వ ధర్మాల పండితులకు నా మనవి ఏమనగా! ఈ మహా సభలో అనగా లాహోర్ టౌన్ హాల్‌లో డిసెంబర్ 26,27,28 తేదిలలో జరుగనున్న ఈ మహా సభలో తప్పక పాల్గొని తమ తమ ధర్మ విశిష్టతలను గూర్చి తెలుపాలని, దీని ద్వారా సత్య ధర్మ విశిష్టతలు, వైభవం, ఘనత ఒక పెద్ద ధార్మిక సమూహము ఎదుట భహిర్గతమై, దాని వైభవము అందరి హృదయాలలో నిలువాలి. మరియు ప్రజలు వారి ఆధారాలను చిహ్నాలను అర్థం చేసుకోవాలి. ఇటువంటి అవకాశం ప్రతి ఒక్కరికి లభించాలన్నదే ఈ సభ ముఖ్యోద్దేశము. ధార్మిక తగాదాలతో నేడు ప్రజల హృదయాలలో ఆందోళన కలదు. ప్రతి సత్యాన్వేషికి సత్య ధర్మ అన్వేషణ గలదు. సత్యమైన ధర్మమును గూర్చి తెలుసుకోవాలనే తపనలో ప్రతి ఒక్కరు ఉన్నారు. (11వ పేజిలో చదువుము)

# జుమా ప్రసంగము

అల్లాహ్‌కు ఉత్తమమైన అప్పును ఎవరు ఇచ్చెదరు?, ఫలితముగా అతడు వారి కొరకు ఎన్నో రెట్లు అధికం చేయును. అల్లాహ్ సంపదలను అడ్డుకుంటాడు, అనుగ్రహిస్తాడు. మీరు కూడ అతని వైపు తిరిగి వెళ్ళిపోవుదురు.

అల్లాహ్ తాలా అప్పు అడుగుచున్నందున మఆజ్ అల్లాహ్ అల్లాహ్ తాలాకు ఏదో అవసరం వచ్చిందని, ఇతరుల సహాయానికి అర్హుడని ఆలోచించడం కూడ అవిశ్వాసమే అవుతుంది. అడుగడం వెనుక ఉన్న ఉద్దేశం ఏమిటనగా, ప్రతిఫలంతో తిరిగి ఇచ్చివేయబడును. అనగా రెట్టింపు చేసి ఇచ్చును. ఎవరిపైనైన అల్లాహ్ తాలా తన అనుగ్రహమును కురింపించ దలచినచో ఇది కూడ అందుకు ఒక మార్గము అగును.

సదుద్దేశంతో దైవ మార్గంలో దేవుని ప్రీతిని ఆకాశిస్తూనే ఖర్చు చేయాలి. త్యాగము మరియు అందుకు తగిన ఇతర ఆదేశాలను పాటిస్తూ, ఇతర సత్కార్యములను కొనసాగించాలి. అంతేగాని ధనాన్ని ఇచ్చాను చాలా పెద్ద ఘనకార్యమును చేశానని భావించకూడదు. ఇతర విధులను కూడ ఆచరించాలి, ఇతర సత్కార్యములను కూడ కొనసాగించాలి. అంతేగాని ఒక వ్యాపార వేత్త వలే దాని లాభాలను పొందాలనే ఉద్దేశముతో ఖర్చు చేయకూడదు. దైవ మార్గములో చెల్లించినచో లాభము చేకూరుతుంది.

నేను ఇప్పుడు అల్లాహ్ తాలా యొక్క ఆ అనుగ్రహము నుండి ప్రయోజనం పొందిన కొందరు వ్యక్తుల ఘటనలను గూరిచ మీ ముందు ప్రస్తావించుతాను. అనేక ఘటనలలో వారు కేవలం దైవ ప్రీతిని ఆకాంక్షించే స్వచ్ఛమైన మనస్సుతో ధన త్యాగాలు చేశారు. అందుకు ఫలితముగా అల్లాహ్ తాలా అద్భుత విధానంలో వారి అవసరాలను తీర్చడమే గాకుండా వారికి రెట్టింపు ప్రతిఫలాను అందించాడు.

ఇప్పుడు నేను వఖ్ఫె జదీద్ క్రొత్త సంవత్సరమును ప్రకటిస్తు గత సంవత్సరపు కొన్ని గణాంకాలను తెలుపుతున్నాను. అల్లాహ్ తఆలా కృపానుసారము 63వ సంవత్సరం 31 డిసంబర్ 2020 తేదీన ముగిసినది. 64వ సంవత్సరం జనవరి మొదటి తేదీ నుండి మొదలైనది.

అల్లాహ్ తఆలా దయానుసారము ఈ సంవత్సరం ఒక కోటి ఐదు లక్షల ముప్పై వేల పౌండ్ల త్యాగము సమర్పించు అనుగ్రహము జమాఅత్‌నకు కలిగినది. గత సంవత్సరం కంటే ఎనిమిది లక్షల 87 వేల పౌండ్లు అధికం. అల్‌హందులిల్లాహ్.

ఇంగ్లాండ్, జర్మని, పాకిస్తాన్, కెనడా నాలుగవ స్థానములో వుంది. అనంతరం భారత్, ఆస్ట్రేలియా, మిడిల్ ఈస్ట్‌లోని ఒక జమాఅత్, అనంతరం ఇండోనేషియా, ఘానా నిలిచినవి. ఘానా కూడ ఇప్పుడు ఆఫ్రీకన్ దేశములలోనే కాక పెద్ద దేశములకు పోటీగా నిలుస్తు మొదటి పది జమాఅత్‌ల పట్టికలో చేరినది.

భారత దేశములోని మొదటి పది రాష్ట్రములు ఇట్లు గలవు. మొదటి స్థానంలో కేరళ తర్వాత తమిళనాడు, జమ్ము కశ్మీర్, తెలంగాణ, కర్ణాటక, ఒడిశా, పంజాబ్, వెస్ట్ బంగాల్, ఢిల్లీ, ఉత్తర ప్రదేశ్. మొదటి పది జమాఅత్‌లు ఇట్లు గలవు. కోయంబత్తూర్, ఖాదియాన్, పత్తపిరియమ్, హైద్రాబాద్, కొల్కత్తా, మంగళూరు, కాలీకట్, కన్నూర్ టౌన్, రిషి నగర్, కేరంగ్.

త్యాగములు సమర్పించు వీరందరి ధనము, కుటుంబములో అల్లాహ్ తఆలా అనంత శుభము కలిగించుగాక! వీరికి ఆధ్యాత్మిక ప్రగతి కూడ అందించుగాక! దైవ హక్కులు, ప్రజల హక్కులను వీరు చెల్లింతురు గాక!

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 08 జనవరి 2021, (08 సులహ్ 1400 హి.ష) తేదిన మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన జుమా ఖుత్బా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ

أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِيْنَ. اَلرَّحْمٰنِ الرَّحِيْمِ. مٰلِكِ يَوْمِ الدِّيْنِ.

اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ. اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ.

صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ.

مَنْ ذَا الَّذِيْ يُقْرِضُ اللّٰهَ قَرْضًا حَسَنًا فَيُضٰعِفَهٗ لَهٗ اَضْعَافًا كَثِيْرَةً ۭ وَاللّٰهُ يَقْبِضُ وَيَبْصُۜطُ ۠ وَاِلَيْهِ تُرْجَعُوْنَ (البقرة:246)

అల్లాహ్‌కు ఉత్తమమైన అప్పును ఎవరు ఇచ్చెదరు?, ఫలితముగా అతడు వారి కొరకు ఎన్నో రెట్లు అధికం చేయును. అల్లాహ్ సంపదలను అడ్డుకుంటాడు, అనుగ్రహిస్తాడు. మీరు కూడ అతని వైపు తిరిగి వెళ్ళిపోవుదురు.

ఈ సూక్తిలో అల్లాహ్‌తాలాకు ఉత్తమమైన అప్పు ఇవ్వడంను గూర్చిన ప్రస్తావన గలదు. దీని అర్థమేమనగా నవూజ్ బిల్లాహ్ అల్లాహ్‌కు మానవుని ధనము అవసరం ఉన్నదని కాదు, అతని అవసరాలను పూర్తి చేసుకోవడానికి అప్పు అడగడం లేదు. అప్పు అనగా సాధారణమైన పరిభ్రాషళక్ష నగదును ఇచ్చిపుచ్చుకోవడం అనే అర్థాన్నిస్తుంది. ఒకరి నుండి బదులు తీసుకోవడం మరల తిరిగి ఇచ్చివేయడం. కాని నిఘంటువు రీత్యా అర్థమును చూసుకున్నచో మంచికి లేదా చెడుకు ప్రతిఫలము ఇవ్వడము అని కూడ గలదు. కావున ఇక్కడ వచ్చునట్టి అర్థమేమనగా, అల్లాహ్ మార్గంలో ఖర్చు చేయువారు ఎవరున్నారు? ఫలితముగా అల్లాహ్ తాలా వారికి ఉత్తమమైన ప్రతిఫలమును అందించు గాకా!.

కావున దైవ మార్గములో ఖర్చు చేయుచున్నచో, దేవుని కొరకు ఖర్చు చేయుచున్నచో అల్లాహ్ తాలా వారికి ఉత్తమమైన ప్రతిఫలమును అందించును. పవిత్ర ఖుర్ఆన్‌లో మరియు ఇతర అనేక చోట్ల దాన ధర్మాలు, త్యాగాలను గూర్చి అల్లాహ్ తాలా ప్రస్తావించుతూ, అల్లాహ్ ధర్మము కొరకు లేదా అల్లాహ్ తాలా ప్రాణుల శ్రేయస్సు కొరకు ఖర్చు చేసినచో అది దేవుని కొరకు ఖర్చు చేసిన దానికి సమానం అవుతుంది. దేవుని కొరకు ఖర్చు చేయునది ఎన్నడు వృధా కాజాలదు. పైగా ఇలాంటి అప్పుకు అల్లాహ్ తాలా ఎన్నో రెట్లు అధికముగా తిరిగి ఇచ్చివేస్తాడు. అంతేగాని అల్లాహ్ తాలాకు ఎలాంటి అప్పుకు అవసరంలేదు. అల్లాహ్ తాలా స్వయముగా పోషకుడు, సకల లోకాల సంరక్షకుడు. అతడు అనుగ్రహించేవాడు. అతనికి ఎలాంటి అవసరం లేదు. అలాంటి వాడు తన కోసం అప్పు అనే పదాన్ని ఉచ్చరించినప్పుడు దాని అర్థం " నా మార్గంలో ఖర్చు చేయుము, ఫలితముగా అనేక అనుగ్రహాలకు వారసులు అవుతారు " అని అవుతుంది. నాకు ఉత్తమమైన అప్పును ఎవరు ఇస్తారు? అనే ప్రశ్నను లేవనెత్తి నా మార్గములో ఎవరు ఖర్చు చేసి నా అనుగ్రహాలకు వారసలు అవుతారు? అనే విషయం వైపు శ్రద్ధను కల్పించాడు. ఆ తరువాత స్వయముగా అల్లాహ్‌యే ఈ విషయాన్ని గూర్చి విపులీకరించాడు. అనగా మీ నగదును నా దగ్గర దాచుకోవడానికి లేదా నా ఖర్చుల కొరకు ఉపయోగించుకోవడం కోసం నేను మీ నుండి అప్పు తీసుకోవడం లేదు. నేను మీకు ఎన్నో రెట్లు అధికముగా తిరిగి ఇవ్వడం కొరకు నేను మీ వద్ద నుండి అప్పు తీసుకుంటున్నాను. ఒకవేళ మీరు నా ధర్మము కొరకు నా ప్రాణుల శ్రేయస్సు కొరకు ఖర్చు చేసినచో అందుకు ప్రతిఫలముగా నేను రెట్టింపు మూలధనమును తిరిగి అనుగ్రహిస్తాను. ఉత్తమమైన అప్పు అనే పదాన్ని ఉపయోగిస్తూ మీరు మీ సంతోషంతో, మీ ఇష్టాను సారంగా ఖర్చు చేయండి అని అర్థం. అలా చేయబడు ఖర్చు దైవ మార్గంలో చేయబడు ఖర్చు అనబడుతుంది. అది మీ వైపు నుండి ఉత్తమమైన అప్పు అనబడుతుంది. ఫలితముగా అల్లాహ్ తాలా కూడ మీకు అనేక రెట్లు పెంచుతూ తిరిగి ఇచ్చివేస్తాడు. హజ్రత్ అఖ్దస్ మసీహ్‌మౌవూద్ అలైహిస్సలాం ఈ విషయంను గూర్చి ఒక చోట ప్రస్తావించుతూ ఈ విధముగా తెలిపారు:

"అల్లాహ్ తాలా అప్పు అడుగుచున్నందున మఅజ్ అల్లాహ్ అల్లాహ్ తాలాకు ఏదో అవసరం వచ్చిందని, ఇతరుల సహాయానికి అర్హుడని ఆలోచించడం కూడ అవిశ్వాసమే అవుతుంది. అడుగడం వెనుక ఉన్న ఉద్దేశం ఏమిటనగా, ప్రతిఫలంతో తిరిగి ఇచ్చివేయబడును. అనగా రెట్టింపు చేసి ఇచ్చును. ఎవరిపైనైన అల్లాహ్ తాలా తన అనుగ్రహమును కురింపించ దలచినచో ఇది కూడ అందుకు ఒక మార్గము అగును."

(మల్ఫూజాత్ సంపుటి 3, పుట 268).

మరొక సందర్భములో హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెలిపారు. مَنۡ ذَا الَّذِیۡ یُقۡرِضُ اللّٰہَ قَرۡضًا حَسَنًا (బఖ్రాహ్: 246) (అల్లాహ్‌కు ఎవరు అప్పు ఇస్తారు?) అనే వాఖ్యములో ఒక అభాగ్యుడు మఅజల్లాహ్ అల్లాహ్ ఆకలి దప్పికలతో ఉన్నాడని భావిస్తుంటాడు. మూర్ఖుడు అర్థం చేసుకోడు. మరల వారిట్లన్నారు: మూర్ఖులే ఇలాంటి మాటలు మాట్లాడుతుంటారు. ఈ వాఖ్యము ద్వారా అల్లాహ్ ఆకలి దప్పికలతో ఉన్నాడనే అర్థం ఏ విధముగా తీస్తున్నారు. ఉత్తమమైన అప్పును గూర్చి ప్రస్తావించి నాకు అప్పును ఇవ్వండి అని అడిగినచో అల్లాహ్ తాలా ఆకలితో ఉన్నాడనే విషయంను ఏ విధముగా అర్థం చేసుకోగలము. ఇక్కడ తెల్పిన విషయమేమనగా, అప్పు అనగా తీసుకున్న దానిని తిరిగి ఇచ్చివేయు వాగ్దానం చేయడమని అర్థం. నిజానికి అప్పు అనేది తిరిగి ఇచ్చివేయబడుతుంది. తిరిగి ఇస్తాననే వాగ్దానం ఉంటుంది. ఆర్జించడమనే అర్థాని స్వయముగా ఎంచుకుంటారు. అనగా ఆరోపణలు చేయువారు ఆర్జించు అనే పదాన్ని, పేదవాడు అనే పదాన్ని లేదా అల్లాహ్ తాలాకు అవసరం ఉన్నదనే విషయాన్ని స్వయముగా భావించుకుంటారు. అంతేగాని ఎక్కడ కూడ అల్లాహ్ తాలా తాను ఆకలి దప్పికలతో నిస్సహాయ స్థితిలో ఉన్నానని, అందుకే మీరు నాకు ఇవ్వండి, నేను నా అవసరాల కొరకు ఖర్చు చేసుకుంటాను అని తెలుపలేదు. ఆః తన దాసుల విషయంలో అల్లాహ్ తాలా ఈ విధముగా తెల్పుచున్నాడు. నా దాసులు ఆకలితో ఉన్నప్పుడు మీరు వారి ఆకలి తీర్చినచో, వారి కొరకు ఖర్చు చేసినచో మీరు నా మార్గంలో ఖర్చుచేశారని దాని అర్థమవుతుంది. మరల ఇలా తెలిపారు: ఇక్కడ అప్పుడు ఇవ్వడమనగా ఎవరు అల్లాహ్ మార్గంలో సత్కార్యములు ఆచరించెదరు. అల్లాహ్ తాలా వారికి ప్రతిఫలముగా ఎన్నో రెట్లు హెచ్చించి ఇచ్చును. కేవలం రూపాయలు, పైసల విషయమే కాదు. మరల ఇలా తెలిపారు: ఈ విషయం దేవుని వైభవానికి తగినదే. ఈ పరంపర భక్తులపై గల ప్రేమాభిమానలు మరియు వారి సంరక్షణతో ముడిపడి యున్నది. ఈ అంశమును క్షుణ్ణముగా పరిశీలించినచో ఈ విషయం అర్థమవుతుంది. ఎందుకనగా అల్లాహ్ తాలా ఎలాంటి సత్కార్యములు లేకుండా, దుఆలు, యాచనలు లేకుండానే విశ్వాసులు, అవిశ్వాసులు అనే భేదభావాలు లేకుండానే అందరిని పోషిస్తుంటాడు. ఎవరు అవిశ్వాసులు, ఎవరు విశ్వాసులు, అనే భేదభావాలు లేకుండా తన కరుణా, దయా గుణాలతో అందరికి ప్రయోజనాన్ని చేకూర్చుతుంటాడు. అల్లాహ్ తాలా అందరిని సంరక్షిస్తున్నాడు. అలాంటప్పుడు అతడు ఒకరి సత్కార్యములను ఎలా వృధా చేయును?. ఎలాంటి సత్కార్యములు ఎలాంటి ఆచరణలు ఆచరించకుండానే అల్లాహ్ తాలా అందరిని పోషిస్తున్నాడు. అందరికి అనుగ్రహిస్తున్నాడు. అలాంటప్పుడు సత్కార్యములు చేయువారికి, పుణ్యకార్యములు చేయువారికి అల్లాహ్ తాలా ఏ విధముగా ప్రతిఫలము ఇవ్వకుండా వృధా చేయును?. مَنۡ یَّعۡمَلۡ مِثۡقَالَ ذَرَّۃٍ خَیۡرًا یَّرَہٗ (అల్ జిల్‌జాల్: 8) అనేది అతని వైభవం. ఎవరైన ఏ కొద్దిమాత్రమైన పుణ్యకార్యము తలపెట్టినచో అల్లాహ్ తాలా వారికి కూడ ప్రతిఫలమును ఇచ్చును. ఎవరైన ఏ కొద్ది తప్పుచేసిన కూడ వారికి దాని కర్మను అనుభవించవలసి ఉంటుంది. ఇది అప్పు యొక్క అసలు వాస్తవం. ఈ సూక్తి ద్వారా మనకు తెలుస్తుంది. అప్పు అనే పదానికి ఈ సరైన భావం ఈ సూక్తి ద్వారానే తెలుస్తుంది. అందుకోసమే మన్‌జల్లజి యుక్రిజుల్లాహ్ ఖర్జన్ హసనన్ (బఖ్రాహ్: 246) అని తెలుపడం జరిగింది. ఈ సూక్తి విపులీకరణ مَنۡ یَّعۡمَلۡ مِثۡقَالَ ذَرَّۃٍ خَیۡرًا یَّرَہٗ (అల్ జిల్‌జాల్: 8). (మల్ఫూజాత్ సంపుటి 1, పుట 226-227).

అనగా ఎవరైన ఏ కొద్ది పాటి పుణ్య కార్యమును తలపెట్టినను వారికి అల్లాహ్ తాలా ప్రతిఫలమును ఇచ్చునులో గలదు.

కావున దేవుని ధర్మ ప్రచారానికి, అతని ప్రాణుల సేవాకార్యక్రమాల కొరకు ధన త్యాగం చేయుట కూడ ఒక గొప్ప సత్కార్యము అనబడుతుంది. అల్లాహ్ తాలా అలాంటి త్యాగాలకు ప్రతిఫలము ఇవ్వకుండా వదిలి వేయడు. ఈ విషయాన్ని గూర్చి అల్లాహ్ తాలా మరొక చోట ఈ విధముగా తెలియజేశాడు. ధన త్యాగాల గొప్పతనాన్ని గూర్చి జమాఅత్ సభ్యులు కాకుండ ఇతరులెవరు గుర్తించగలరు. అన్ని వర్గాలకు చెందిన అహ్మదీయుల స్వీయ అనుభవమేమనగా, దేవుని కొరకు దేవుని ప్రీతిని కోరుకుంటూ దైవ మార్గములో ఖర్చు చేసినచో లభించే మనశ్శాంతి మరియు ప్రాపంచిక పరంగా కూడ వేలాది జమాఅత్ సభ్యులు వారు దైవ మార్గంలో దైవ ప్రీతిని ఆశించి ఖర్చు చేసిన నగదు రెట్టింపు స్థాయిలో తిరిగి రావడంను చూసి ఆశ్చర్యపోతుంటారు. ఇలాంటి అహ్మదీయులు అనేక మంది ఉన్నారు. వారు కేవలం అల్లాహ్ తాలా ప్రీతి కొరకే ధన త్యాగాలు చేస్తుంటారు. అందుకు ప్రతిఫలం ఈ ప్రాపంచిక ధన రూపంలో లేదా ప్రాపంచిక పరంగా లభిస్తుందనే ఆలోచనలు కూడ వారికి కలుగవు. కాని అల్లాహ్ తాలా రెట్టింపు స్థాయిలో గౌరవ ప్రదమైన రీతిలో తిరిగి ఇచ్చివేస్తాను అని తెల్పుచున్నాడు కావున అతడు ఇచ్చివేస్తాడు. కొందరి ఆర్థిక పరిస్థితి సరిగా లేకున్నప్పటికి త్యాగాలు చేస్తుంటారు. అంతేగాకా వారి అవసరాలను అల్లాహ్ తాలా ఏదో ఒక విధముగా తీరుస్తాడు అనే నమ్మకాన్ని కూడ కల్గి ఉంటారు. ఆ తరువాత అల్లాహ్ తాలా ఏ విధముగా వారి అవసరాలను తీర్చినాడో గుర్తించి స్వయముగా వారు కూడ ఆశ్చర్యపోతుంటారు. కాని నిబంధన ఏమిటంటే సదుద్దేశంతో దైవ మార్గంలో దేవుని ప్రీతిని ఆకాశిస్తూనే ఖర్చు చేయాలి. త్యాగము మరియు అందుకు తగిన ఇతర ఆదేశాలను పాటిస్తూ, ఇతర సత్కార్యములను కొనసాగించాలి. అంతేగాని ధనాన్ని ఇచ్చాను చాలా పెద్ద ఘనకార్యమును చేశానని భావించకూడదు. ఇతర విధులను కూడ ఆచరించాలి, ఇతర సత్కార్యములను కూడ కొనసాగించాలి. అంతేగాని ఒక వ్యాపార వేత్త వలే దాని లాభాలను పొందాలనే ఉద్దేశముతో ఖర్చు చేయకూడదు. దైవ మార్గములో చెల్లించినచో లాభము చేకూరుతుంది.

మొత్తానికి నేను ఇప్పుడు అల్లాహ్ తాలా యొక్క ఆ అనుగ్రహము నుండి ప్రయోజనం పొందిన కొందరు వ్యక్తుల ఘటనలను గూరిచ మీ ముందు ప్రాస్తవించుతాను. అనేక ఘటనలలో వారు కేవలం దైవ ప్రీతిని ఆకాంక్షించే స్వచ్ఛమైన మనస్సుతో ధన త్యాగాలు చేశారు. అందుకు ఫలితముగా అల్లాహ్ తాలా ఆద్భుత విధానంలో వారి అవసరాలను తీర్చడమే గాకుండా వారికి రెట్టింపు ప్రతిఫలలాను అందించాడు. అనేక మంది వారి మరియు వారి పిల్లల ఆకలిని త్యాగము చేస్తూ దైవ మార్గంలో ఖర్చు చేయడం వలన వెను వెంటనే అల్లాహ్ తాలా వారి మరియు వారి పిల్లల ఆకలి తీర్చు సామాగ్రిని ఏర్పాటు చేశాడు. వారి వద్ద ఉన్న దానికంటే ఎక్కువగా ఇచ్చాడు. అలా ఈ దైవ చర్య వారి విశ్వాసాన్ని పటిష్టం చేయుటకు దోహదపడింది. వీరే అల్లాహ్ ప్రీతిని ఆకాంక్షించువారు. ఇలాంటి వారి అనేక ఉదాహరణలు నేడు మనకు అహ్మదియ్య జమాఅత్‌లోనే కనిపిస్తుంటాయి.

గనికనాకరికి చెందిన సదర్ మరియు ముబల్లిఘ్ ఇంచార్జ్ ఒక ఘటనను ఈ విధముగా పేర్కొన్నారు: వారు నా గత సంవత్సరపు వఖ్ఫే జదీద్ ప్రసంగాన్ని మస్జిద్‌లో చదివి వినిపించారు. అందులో నేను ధన త్యాగ ప్రాధాన్యతను గూర్చి వివరించాను. ఆ క్రమంలోనే నేను హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి ఉపదేశాలను చదివి వినిపించాను. వాటిలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అల్లాహ్ తాలాను చేరుకొను ఐదు మార్గాలలో ఒక మార్గం ధనముతో జిహాద్ చేయడం అని తెలిపారు. అదే విధముగా ఒక మనస్సులో రెండు ప్రేమలు ఏకం కాలేవు. అనగా ధనం పట్ల ప్రేమ మరియు అల్లాహ్ పట్ల ప్రేమ. ఇవియే గాకుండా మరికొన్ని విషయాలను నేను ప్రస్తావించాను. అట్టి సందర్భములో సాధారణముగా ధన త్యాగపు విశ్వాసభరిత ఘటనలను కూడ వినిపిస్తుంటాను. మరల వారు ఇలా తెలిపారు: జుమా నమాజ్ తరువాత ఒక పేద మరియు స్వచ్ఛమైన అహ్మదీయులు మూసి ఖబా గారు వారి జేబులో ఉన్నటు వంటి నగదు మొత్తాన్ని ఎంతో స్వచ్ఛతతో వఖ్ఫేజదీద్ ఖాతాలో చెల్లించారు. వాస్తవానికి వారు అంతకు ముందే తమ చందాను చెల్లించారు. ఎన్ని నగదు అని వారిని అడుగగా నా జేబులో ఉన్నదంతయు ఇచ్చాను, మీరే లెక్కించుకోండి, నేను కేవలం అల్లాహ్ తాలా ప్రీతి కొరకు ఇచ్చాను గాని లెక్కించి ఇవ్వలేదు అని సమాధానం ఇచ్చారు. ఆ నగదును లెక్కించి చూడగా యాబై వేల ఫ్రాంక్ అని తెలింది. అందుకు ఉన్నదంతయు జేబులో నుండి తీసి ఇచ్చారు కదా! మీరు ఇంటికి ఎలా వెళ్ళుతారు? మీ వద్ద కిరాయికి కూడ నగదు లేదు కదా! కావున ఇందులో నుండి కొంత నగదును మీరు మీ ఖర్చుల కోసం ఉంచుకోండి అని తెలుపగా, వారు " ఒక మనస్సులో రెండు ప్రేమలు ఏకం కాలేవు అని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తెలిపిన విషయాన్ని మీరు వినలేదా?. కావున ఈ రోజైన నన్ను అల్లాహ్ తాలా అభిమానం నీడలో జీవించనియ్యండి అని తెల్పుచూ సంతోషంతో నడుచుకుంటూ వారు తమ ఇంటికి వెళ్ళి వేయారు.

ఇది ఆ అద్భుత ఘటన. ఈ ఘటనను చూసి ముబల్లిఘ్ గారు

మరల ఇలా వ్రాసారు: అల్లాహ్ తాలా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంకు అనుగ్రహించిన ఈ జమాఅత్ ఎంతగొప్ప స్వచ్ఛమైన జమాఅత్ అని నా మనస్సు అల్లాహ్ తాలా సంకీర్తనలతో నిండిపోతుంది. ప్రజలు జుమా ప్రసంగాలను వింటారు. హాఁ మేము విన్నాము అంటారు కాని శ్రద్ధతో వినరు, విషయాన్ని గ్రహించరు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక మనస్సులో రెండు ప్రేమలు ఏకం కాలేవు అని తెల్పిన విషయాన్ని వారు గ్రహించి నా జేబులో నగదు ఉన్నది, కావున నేను దేవుని ప్రేమను ఎలా కల్గి ఉంటాను అని భావించి వెంటనే ఆచరించి చూపారు. అర్థం కాలేదని ప్రజలు అంటూ ఉంటారు. కాని దీనినే శ్రద్ధతో వినడం, అందుకు అనుగుణముగా ఆచరించడం అంటారు. ఎంతటి విచిత్రమైన త్యాగస్ఫూర్తి ఘటనలు ఇవి. ఇవి కూడ బైఅత్ నిబంధనలను అనుసరించే ఉన్నాయి. అన్ని పరిస్థితులలో అల్లాహ్ తాలాతో చేసిన వాగ్దానాన్ని నెరవేర్చాలి. ఎలాంటి ఫిర్యాదు చేయకూడదు. చెల్లించినచో త్యాగపు ఆనందం లభిస్తుంది. విధేయతతో త్యాగం కొరకు సిద్ధముగా ఉండడం. అహ్మదియ్యా జమాఅత్ పేరును మేము ప్రపంచం నుండి కనుమరుగు చేస్తాము అని మన వ్యతిరేకులు ప్రగల్భాలు పలుకుతుంటారు. అల్లాహ్ తాలాను ఇంతగా ప్రేమించేవారిని, అతని పట్ల అమితమైన ప్రేమాభిమానాలను ప్రదర్శించేవారిని ఎలా కనుమరుగు చేయగలరు. ఇలా ప్రేమించే వారిని అల్లాహ్ తాలా అక్కున చేర్చుకుంటాడు. శత్రువుల బుడిద కూడ కనిపించదు.

ఫ్రాన్స్ జమాఅత్‌కు చెందిన ఒక మహిళ డెనిబా గారు కొంత కాలం క్రితమే బైఅత్ చేశారు. వారి కుటుంబంతో వారు చాలా సమస్యలను ఎదుర్కొన్నారు. వారు ఇలా తెలిపారు: ఆర్థిక త్యాగాలలో అనగా వఖ్ఫే జదీద్ గాని, తహ్రీకే జదీద్‌లో గాని, మస్జిద్ ఫండ్‌లో గాని ఎల్లప్పుడు చందా చెల్లించాలని ప్రయత్నించాను. చందాల శుభాలను నా కన్నులతో వీక్షించాను. మరల ఇలా తెలిపారు: ఈ సంవత్సరం నేను వఖ్ఫేజదీద్ చందాను చెల్లించాను. ఆ సమయంలో పరిస్థితులు ఎలా ఉన్నాయనగా, చాలా కాలం నుండి నేను ఒక మంచి ఉద్యోగం కోసం ఎదురుచూస్తున్నాను. కాని నాకు ఆ ఉద్యోగం దొరకలేదు. కాని నేను వఖ్ఫే జదీద్ చందాను చెల్లించిన కొన్ని నిమిషాలలోనే ఒక ప్రముఖ కంపెనీలో ఉద్యోగం లభించినట్లు ఫోన్ ద్వారా కంపెని వారు నాకు సమాచారం అందించారు. ఈ శుభములన్నియు చందాలను చెల్లించినందుకే ప్రత్యేకించి వఖ్ఫేజదీద్ చందాను చెల్లించిన వెంటనే నాకు ఉద్యోగం లభించినది. నిశ్చయముగా అల్లాహ్ తాలా నుండి నా కొరకు ఇదొక గొప్ప సంకేతము.

ఖజఖిస్తాన్ ముబల్లిఘ్ ఈ విధముగా వ్రాసారు: లోకల్ ముఅల్లిమ్ జస్లాన్ గారి శ్రీమతి కొన్ని సంవత్సరాల క్రితమే బైఅత్ చేశారు. ఈ సంవత్సరం తన పుట్టి రోజున వఖ్ఫే జదీద్ మరియు తహ్రీకే జదీద్‌లలో ఏడు వేల తింగేలను లోకల్ కరెన్సిని సగం సగం చొప్పున చెల్లించారు. మరల వారు ఇలా తెలిపారు: చందా చెల్లించిన ఒక వారం రోజుల తరువాత నాకు డెబ్బై వేల తింగే లభించాయి. ఇంత నగదు దొరుకుతుందని నేను ఎన్నడు ఆలోచించలేదు. దైవ మార్గములో ఖర్చు చేయడం వలన అతడు నాకు 10 రెట్లు అధికముగా తిరిగి ఇచ్చాడు. కొందరు మాతో ఇలా ఎందుకు వ్యవహరించబడడం లేదు అని ఆలోచిస్తుంటారు. ఇలా మాతో జరుగలేదరు కదా! అని అంటారు. వారు ముందుగా అస్తఘ్ఫార్ అధికముగా చేయాలి. వారు త్యాగం చేస్తున్నప్పుడు కేవలం స్వచ్ఛమైన మనస్సుతో వారు త్యాగం చేశారా? లేదా? అనే విషయాన్ని తెలుసుకోవడం కోసం వారు తమ మనస్సును క్షుణ్ణముగా పరిశీలించుకోవాలి. ఒకవేళ స్వచ్ఛమైన మనస్సుతో త్యాగం చేసినచో ఎలాంటి ఫిర్యాదులు ఉండవు. అల్లాహ్ తాలా తమకు త్యాగం చేయు అవకాశంను కల్పించినందుకు వారు సంతోషించాలి. అల్లాహ్ తాలా ఇస్తానని వాగ్దానం చేశాడు, కావున ఏ మార్గంలో ఇస్తాడు అనే విషయం అతనికే తెలియును. ఈ రోజు కాకపోతే తరువాత రోజైన ఇవ్వవచ్చును. కాని ఎవరైతే ఆశతో చందాలు చెల్లిస్తారో వారికి ఫిర్యాదులు ఉంటాయి. కొందరు ఇలానే ఆలోచిస్తుంటారు. అలాంటి వారికి చివరికి నమాజ్‌లు కూడ భారమే అనిపిస్తుంటాయి.

మాస్కో నుండి ఒక మిత్రులు అబ్దుర్రహ్మాన్ గారు ఈ విధముగా తెలిపారు: ఉద్యోగ విషయంలో నా భాగ్యము ఎల్లప్పుడు చెడుగానే ఉండేది. ఎక్కడ ఉద్యోగం దొరికిన కూడ వారు ఇచ్చే జీతంతో కుటుంబం గడవడము కష్టముగా ఉండేది. ఒకసారి ఒక నెల జీతాన్ని కూడ ఇవ్వలేదు. కాని అల్లాహ్ తాలా ఎంతగా తన అనుగ్రహాన్ని కురిపించాడనగా, చివరికి నా జీతం కూడ పెరిగిపోయింది. అప్పుడు నేను చందాలను క్రమం తప్పకుండా చెల్లించాలని అల్లాహ్ తాలా చేస్తున్న సూచనగా ఆ అనుగ్రహాన్ని భావించాను. కావున నేను క్రమం తప్పకుండా ఉన్నటు వంటి చందాలను చెల్లించడం ప్రారంభించాను. వాటి ఫలితముగా అల్లాహ్ తాలా మరల తన అనుగ్రహాన్ని అనుగ్రహించాడు. ఫలితముగా నేను రెండు సంవత్సరాలుగా ఎదురుస్తున్నటు వంటి ఉద్యోగం నాకు దొరికింది. అల్లాహ్ తాలా అనుగ్రహం వలన నేడు నాకు వఖ్ఫే జదీద్ చందాను కూడ చెల్లించు భాగ్యం లభించినది. క్రమం తప్పకుండా చందాలు చెల్లించినచో అల్లాహ్ తాలా ఆధాయంను పెంచుతాడు అని మరియు శాశ్వతమైన ఆధాయ మార్గాలను తెరుస్తాడు అనే విషయం నాకు అర్థమైనది. అల్లాహ్ తాలా చందాలు చెల్లించు జమాఅత్ చందా దారులలో పాల్గొనే అవకాశంను నాకు కల్పించినందుకు నేను అల్లాహ్‌కు కృతజ్ఞతలు తెల్పుచున్నాను.

సెరలేవన్ నుండి వాటర్‌లో రిజన్ నుండి ముబల్లిఘ్ ఇఫ్తిఖార్ గారు ఈ విధముగా వ్రాసారు: వఖ్ఫేజదీద్ చందా వసూలు చేయు క్రమంలో వివిధ జమాఅత్‌లను పర్యటిస్తూ " చందాల ప్రాధాన్యతను గూర్చి తెలియ జేయడంలో మేము అలసత్వం వహించాము అని జమాఅత్ సభ్యులకు తెలియజేశాము. తహ్రీకే జదీద్ చందాల ప్రకటన చేయునప్పుడు సెరలేవన్ లో చందాల విషయంలో చాలా వరకు మెరుగు ఫలితాలను తీయవచ్చును, ఒకవేళ వారు కోరుకున్నచో తమ చందాలను వారు పెంచుకోవచ్చును అని నేను సూచించాను. కావున ఆ సందేశాన్ని తీసుకొని వారు జమాఅత్‌లలో పర్యటించారు. అక్కడ వారు " సెరలేవన్ చాలా పెద్ద దేశం, అహ్మదియ్యత్ కూడ చాలా కాలం నుండి ఉన్నది. జమాఅత్ సభ్యులు కూడ త్యాగాల కోసం సిద్ధముగా ఉంటారు, అలసత్వం ఉన్నచో అది జమాఅత్ పదవి దారులలోనే ఉన్నది అని" హుజూర్ గారు సూచించారు అని తెలిపారు. ఈ సందేశంను వినగానే జమాఅత్ సభ్యులలో ఉత్సాహం, ఉల్లాసం పుటుకొచ్చాయి. ఫలితముగా వారు కేవలం వఖ్ఫే జదీద్ చందాలనే హెచ్చించకుండా ఇతర అన్ని చందాలను కూడ హెచ్చించి చెల్లించ సాగారు. నెట్‌వన్ అనే జమాఅత్‌లో 18 కుటుంబీకులను సంప్రదించగా, 13 లక్షల లేవన్‌లు ఒకే రోజు వసూలు అయినాయి. ఇద్దరు అహ్మదీయ విద్యార్థులు ఒకే రోజు మూడు లక్షల లేవన్‌లు వఖ్ఫేజదీద్ చందాలో చెల్లించారు. ఆ తరువాత మరో రెండు లక్షల లెవన్‌లను తరువాత పెంచారు. లేవన్ కు చెందిన మరో బాలిక ముస్లిమా ఫోఫనహ్ 50వేల లేటూన్‌లను చెల్లిస్తూ " తన కొరకు దుఆ చేయమని ఖలీఫతుల్ మసీహ్‌కు తెలుపమని" అభ్యర్థించారు. మరో ఐదుగురు విద్యార్థులు కూలికి వెళ్ళి వచ్చిన డబ్బులతో చందా చెల్లించారు. వారికి కూలి రూపంలో వచ్చిన 50వేల లేవన్‌లను వఖ్ఫే జదీద్ చందాగా చెల్లించారు. వీరు వర్తమాన ఖలీఫా ఆదేశంను శిరస వహించు వారు. ఎన్నడు ప్రత్యక్షముగా చూడలేదు, ఇలా ఎదురు ఎదురుగా కూర్చోలేదు. అయినా కూడ వారి హృదయాలలో ఖిలాఫత్ పట్ల అభిమానం, గౌరవం ఉన్నది. అందుకే వారు అల్లాహ్ తాలా ప్రీతి కొరకు అన్ని రకాల త్యాగాలకు ముందుకు వస్తుంటారు. మరల న్యూటన్ జమాఅత్‌కు చెందిన మరో అభిమాన భరితమైన ఘటనను చూడండి: మరల వారు ఇలా తెల్పుచున్నారు. నేను ఎస్ బా గారి ఇంటికి వెళ్ళాను. ఆపై వారికి చందాను గూర్చి వారికి తెలిపి మరియు వారికి సెరలేవన్‌లో జమాఅత్ సభ్యులు త్యాగాలు చేయుటకు సిద్ధముగా ఉన్నారు అనే జుమా ప్రసంగపు ఉపదేశాలను వినిపించాను. అందుకు వారి శ్రీమతి చాలా ఉద్వేగమునకు గురై వారు ఇలా అన్నారు: ఖలీఫతుల్ మసీహ్ నిజం చెప్పారు. కాని ఈ రోజు మా ఇంట్లో ఏమి లేవు, ఏమిచేయాలో అర్థం కావడం లేదు అని వాపోయారు. మరల ఇలా తెలిపారు. మేము అక్కడే కూర్చొని ఉన్నాము. ఎక్కడి నుండో ఎవరు ఊహించని విధముగా నగదు వచ్చింది. ఆ మహిళ వెంటనే తమ వద్ద ఉన్న చందా సేకరులకు ఆ నగదును అందిస్తూ రసీద్ ఇవ్వండి అని అన్నారు. ఆ నగదును లెక్కించి చూడగా రెండు లక్షల లేవన్‌లు గలవు. ఆ మొత్తం నగదును వారు చందాలో చెల్లించారు. అలా చెల్లించిన తరువాత చాలా సంతృప్తిగా ఆనందంగా ఉన్నారు. మాకే అవసరం ఉన్నాయని మేము ఆలోచిస్తుండగా ఇలాంటి సమయంలో వచ్చారు, మా వద్ద ఉన్న నగదును తీసుకవెళ్తున్నారు అనే ఎలాంటి ఫిర్యాదు కూడ వారికి లేకుండెను. అందుకు నేను వారితో ఇంట్లో తినడానికి నిత్యవసర వస్తువుల కొరకు కొంత నగదును దాచుకోండి అని తెలుపగా, అందుకు వారు "మాకు ఇప్పుడు ఏమి వద్దు, వచ్చిన నగదును చందాలో చెల్లించాము. మాకు ఎలాంటి ఇబ్బంది లేదు. కాని అల్లాహ్ తాలా వారి అప్పును తన వద్దనే ఉంచుకోలేదు. కొంత సమయంలోనే మరల వారికి మరో చోట నుండి నగదు లభించినది. అది కూడ పెద్ద మొత్తంలోనే గలదు. అలా వారి నిత్యవసర వస్తువులు అన్నపానీయాల ఖర్చులు కూడ తీరిపోయాయి.

ఖర్గజిస్తాన్ నుండి ముబల్లిఘ్ గారు ఇలా వ్రాస్తున్నారు: ఒక స్వచ్ఛమైన

ఖర్గజ్ అహ్మదీ మిత్రులు ఖుబత్ గారు బషకీక్‌లో నివాసుముంటున్నారు. వారు ఇలా తెలిపారు: వఖ్ఫేజదీద్ చందా కొరకు ఒక వెయ్యి సుమ్ చందాగా చెల్లిస్తానని వాగ్దానం చేశారు. ఖర్గజ్ కరెన్సీని సుమ్ అంటారు. వఖ్ఫేజదీద్ ఆర్థిక సంవత్సరం పూర్తిగావడానికి ఒక నెల ముందు మా జమాఅత్ సదర్ గారు వఖ్ఫేజదీద్ చందా ప్రాధాన్యతను గూర్చి జుమాలో వివరించారు. వారు జుమా ప్రసంగంలో హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ గారి అనగా నా గత సంవత్సరపు వాఖ్యములను చదివి వినిపించారు. కావున ఆ రోజే నేను నేను చేసిన వాగ్దానం ఒక వెయ్యి సుమ్‌లో కేవలం రెండు వందల సుమ్‌లు మాత్రమే చందాగా చెల్లించాను. పూర్తి స్థాయిలో చెల్లించు భాగ్యము నాకు లభించలేదు. నాకు ఒక అంగవైకల్య సోదరి ఉన్నది. ఆమెకు ప్రభుత్వం ప్రతి నెల నాలుగు వేల సుమ్‌లను పింఛన్‌గా ఇస్తుంది. ఆ జుమా రోజు నేను నా సోదరి పింఛన్ డబ్బులు తీసుకరావడానికి వెళ్ళాను. నేను ఏటిఎం మిషన్‌లో ఏటిఎం కార్డుతో బ్యాలన్స్ చూడగా అకౌంట్‌లో 10వేల సుమ్‌లు ఉన్నట్లుగా తెలిసింది. ఒక వారం క్రితం నా తల్లిగారు ప్రభుత్వానికి " మీరు ఇచ్చే పింఛన్‌తో మా జీవితం గడవడంలేదు కావున మా పెంచన్‌ను పెంచండి" అని లేఖ వ్రాసారు. కావున బహుశా ఆ నగదే అని నేను భావించాను. కాని ఈ రోజు అనగా 29 డిసంబర్‌కు ప్రభుత్వాధికారుల నుండి ఫోన్ వచ్చింది. అందులో వారు మేము వాగ్దానం మేరకు ప్రతి నెల మీకు 5వేల సుమ్‌లను మాత్రమే చెల్లించగలము అని తెలిపారు. అలా మరో 5వేల సుమ్‌లు అకౌంట్‌లో జమా అయ్యాయి. మొత్తానికి మేము ముందుగా తీసి ఖర్చుచేసిన లేదా అకౌంట్‌లో నుండి తీసుకవచ్చిన నగదులో నుండి చందా చెల్లించాము. అలా మరల వారు ఇలా తెలిపారు: మేము చెల్లించిన చందా శుభముల వలనే మాకు ఈ నగదు లభించినది. కాని ముందుగా అకౌంట్‌లో జమా చేయబడిన నగదు ఎక్కడి నుండి వచ్చిందో మాకు స్పష్టముగా తెలియలేదు. ఈ విషయమై బ్యాంక్ వారిని సంప్రదించగా వారు కూడ అది మీ నగదే, ఆ నగదుకు మాకు ఎలాంటి సంబంధం లేదు అని సమాధానం ఇచ్చారు. ఇలాంటి త్యాగాల వలనే విశ్వాసాలు పటిష్టమవుతుంటాయి.

తంజానియాకు చెందిన అమీర్ గారు ఈ విధముగా వ్రాసారు: జంజిబార్ జమాఅత్‌కు చెందిన ఖైర్ రషీది గారికి ఈ సంవత్సరం చివరలో వఖ్ఫే జదీద్ చందాను గూర్చి గుర్తుచేయగా, అందుకు సమాధానంగా వారు ఈ విధముగా వ్రాసారు: మీరు గుర్తు చేసిన సమయం వరకు నాకు ఉ ధ్యోగం లేకుండెను, నా వద్ద నగదు లేకుండెను. కాని నేను మాత్రం మన మురబ్బి గారితో పూర్తిగా చందా చెల్లించిన వారి పట్టికలో నా పేరును కూడ చేర్చండి అని విన్నవించుకున్నాను. ఫలితముగా అల్లాహ్ తాలా స్వయముగా తగిన ఏర్పాట్లు చేయును అనిభావించాను. ఆ కార్యక్రమం తరువాత కేవలం రెండు రోజులకే నాకు డ్రైవర్ ఉద్యోగం లభించినది. మొదటి లభించిన జీతంతోనే నాపేరుతో నా భార్య పిల్లల పేరుతో చందా వఖ్ఫే జదీద్‌ను చెల్లించాను. మరల ఇలా అన్నారు: చందా చెల్లించాలనే సంకల్పం వలన నాకు శాశ్వత ఉద్యోగం లభించినది. మరల ఇలా అన్నారు: ఇలాంటి సన్నివేశాల ద్వారామా విశ్వాసం కూడ పటిష్టం అవుతుంది.

తంజానియాకు చెందిన అమీర్ గారు ఈ విధముగా వ్రాసారు: అరింగా రిజన్ నుండి త్వాహా గారు ఈ విధముగా తెలిపారు: ఈ సంవత్సరం ఈ భవదీయుడు చందా వఖ్ఫేజదీద్ ఆధారంగా ఒక అసాధారణమైన అద్భుతమును చూసు భాగ్యమును పొందాడు. మరల వారు ఇలా తెలిపారు: వఖ్ఫేజదీద్ లో ఆరు లక్షల షిలాంగ్ చందా చెల్లిస్తానని నేను వాగ్దానం చేశాను. నవంబర్ వరకు ఆర్థిక పరిస్థితులను చూసి వారు నాకు ఒక లేఖ వ్రాసారు: ప్రస్తుతం నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా దేశంలో ఆర్థిక మరియు వ్యాపార పరిస్థితులు తలక్రిందులైనాయి. కావున అల్లాహ్ తాలా అనుగ్రహం వలన వఖ్ఫే జదీద్ చందా వాగ్దానంను నెరవ్చే అవకాశంను కల్పించమని అల్లాహ్ తాలాతో దుఆ చేయండి అని అందులో పేర్కొన్నారు. నాకు లేఖలు వ్రాసేవారు వారి అవసరాల కోసం లేఖలు వ్రాయడం లేదు. మేము చందా చెల్లించు భాగ్యము పొందాలని దుఆ చేయండి అని వ్రాస్తుంటారు. ముందు ముందు కూడ ఇలాంటి అనేక సంఘటనలు ప్రస్తావించబడును. ఎంత త్వరగా వీలైతే అంత త్వరగా చందాలను చెల్లించు అవకాశంను కల్పించమని ప్రజలు నమాజ్‌లు మరియు తహజ్జుద్‌లు సల్పుతుంటారు. అంతేగాని తమ అవసరాలను తీర్చమని మాత్రం కాదు. మరల వారు ఇలా తెల్పుచున్నారు. నేను లేఖ వ్రాసిన కొద్ది క్షణాలకే ఇన్షా అల్లాహ్ ఏదో ఒక మార్గం తెరుచుకుంటుంది అని నా మనస్సుకు తృప్తి లభించినది. లేఖ వ్రాసిన 24 గంటల లోపే ఒకరి మాధ్యంతో ఒక మిత్రుడు తన వ్యాపారం నిమిత్తం సలహాలు సంప్రదింపుల కొరకు వచ్చాడు. అతనిని కలిసిన తరువాత అతడు నేను 15 సంవత్సరాల క్రితము కలిసి చదువుకున్నాము అని తెలిసింది. మరల వారు ఇలా తెలిపారు: వారితో సంప్రదింపులు జరిపిన తరువాత వారి ద్వారా నాకు ఒక కాంట్రాక్ట్ దొరికింది. అలా నాకు వారు ద్వారా 6 మిలయన్ షిలాంగ్‌లకు చెందిన ఒక కాంట్రాక్ట్ లభించినది. అల్లాహ్ తాలా నా వాగ్దానానికి 10 రెట్లు ఎక్కువగా హెచ్చించి నాకు అనుగ్రహించాడు. ఆరు లక్షల చందాకు అరవై లక్షల వ్యాపారాన్ని కల్పించాడు. ఈ క్రమంలో అడ్వాన్స్ లభించడంతోనే ముందుగా వఖ్ఫే జదీద్ చందాను చెల్లించాను.

జన్ జబార్‌కు చెందిన ఒక మిత్రులు జుమా సాహెబ్ గారు కూరగాయల మార్కెట్‌లో అమాలిగా పని చేస్తుంటారు. వఖ్ఫేజదీద్‌లో చేసిన వాగ్దానాన్ని చెల్లించాలని వారికి తెలుపగా, అందుకు వారు ప్రస్తుతం ట్రాన్స్‌పోర్ట్ వాహనాలన్ని ఎక్కడివి అక్కడే నిలిచిపోయాయి. ఆర్థిక పరిస్థితులు బాగా లేవు అని సమాధానం ఇచ్చారు. మార్కెట్‌లో సామాగ్రిని క్రిందికి దించడం, సామాగ్రిని పైకి ఎక్కించడం వంటి పనులు చేసేవారు. ఆ తరువాత మరల వారు ఇలా తెలిపారు: కొన్ని రోజులు నేను తహజ్జుద్ నమాజ్‌లో చందా చెల్లించు మార్గాలను చూపుము అని అల్లాహ్ తాలాతో దుఆ చేశాను. నేను ముందుగా తెల్పినట్లుగా వీరు కూలి పని చేసేవారు, పేదవారు. వీరు మా అవసరాలు తీర్చమని, లేదా మా ఆకలి దప్పికలను తీర్చమని దుఆలు చేయడం లేదు. చెందాలు చెల్లించు మార్గాలను చూపమని ప్రత్యేకముగా దుఆలు చేయుచున్నారు. వారు దుఆ చేస్తున్నచో ఆ దుఆలలో కూడ ఓ అల్లాహ్ ఆర్థిక త్యాగాలలో మమ్ము వెనకడుగు వేయనీయకుము అని తహజ్జుద్‌లో దుఆలు చేస్తున్నారు. కావున వఖ్ఫేజదీద్ ఆర్థిక సంవత్సరం ముగయడానికి మూడు రోజుల ముందు మరల వ్యాపార ప్రక్రియ ప్రారంభమైనది. ఈ మూడు రోజులలో సుమారు మూడు లక్షల షిల్లాంగ్‌ల ఆధాయం వచ్చింది. ఫలితముగా నా మరియు నా భార్య పిల్లల వాగ్దానంను చెల్లించు అవకాశం నాకు లభించినది. మా జీవితానికి ఆధారం దొరికింది, మాకు డబ్బు దొరికింది అని వారు ప్రస్తావించడం లేదు, తన మరియు తన భార్య పిల్లల చందా చెల్లించు అవకాశం లభించినదని వారు ప్రస్తావించారు. మరల వారు ఇలా వ్రాసారు: నేను బైఅత్ చేసిన తరువాత క్రమం తప్పకుండా చందాల చెల్లించడం వలన అల్లాహ్ తాలా నా సంపదలో ఊహించని విధముగా శుభమును కల్పిస్తూ రెట్టింపు చేస్తూ వచ్చాడు. వీరు మహాత్ములు. వీరికి ఏదైన చింతన ఉన్నచో చందాలను ఎలా చెల్లించాలి అనే చింతనే ఉంటుంది. నేను ముందుగా తెల్పినట్లు నమాజ్ తహజ్జుద్‌లో కూడ వీరు చందాలు చెల్లించు భాగ్యమును కల్పించు దేవుడా! అని రోదిస్తూ దుఆలు చేస్తుంటారు. ఈ విషయాలు తెల్పినచో ఒక ప్రాపంచిక వ్యక్తి ఇలాంటి వారిని పిచ్చివాళ్ళుగా భావిస్తుంటాడు. కాని ఈ ప్రపంచీకుల దృష్టిలో పిచ్చివాళ్ళుగా భావించబడే వీళ్ళనే అల్లాహ్ తాలా ప్రేమిస్తుంటాడు. ఆపై వారి అవసరాలను కూడ స్వయముగా పూర్తి చేస్తుంటాడు.

నివేధికలలో చిత్రవిచిత్రమైన సంఘటనలు ప్రస్తావించబడుతాయి. గేంబియా అమీర్ గారు ఈ విధముగా వ్రాశారు: నార్త్ బంక్ రీజన్‌లోని ఒక గ్రామానికి చెందిన కిరాణకొట్టు అహ్మదియ్య మిత్రులు ఇబ్రాహీం గారు ఒక సఫలీకృత వ్యాపారస్తులు. ప్రజలు వారి సామాగ్రిని వారి వద్ద జాగ్రతగా దాచుకునేవారు. ఆ సమయంలో వీరు ఇంకా అహ్మదియ్యత్‌ను స్వీకరించలేదు. కొన్ని కారణాల వలన అనుకోకుండా ఒక్కసారిగా నష్టపోయారు. ఫలితముగా వారు తమ వ్యాపారమును కాపాడుకోవడం కోసం ప్రజల న్యాసపు ధనమును కూడ ఖర్చు చేశారు. ప్రజల న్యాసపు ధనమును కూడ తిరిగి ఇచ్చివేసే స్థితిలో లేనని తాను గ్రహించుకొని ఆ భయంకరమైన పరిస్థితుల నుండి తప్పించుకోవడం కోసం తన స్వస్థలమైన గనికనాకరికి వెళ్ళిపోయాడు. పారిపోయాడు మూడు సంవత్సరాల వరకు అక్కడే తల దాచుకున్నాడు. ఆ తరువాత మరల తిరిగి అక్కడికి వెళ్ళిపోవాలని నిశ్చయించుకున్నారు. మనస్సులో మంచితనం ఉన్నది. కావున పరిస్థితులను ఎదుర్కొందాం అని తీర్మాణించుకున్నారు. తాన వద్ద దాచి పెట్టుకున్న వారి ధనమును ఏదో ఒక పని చేసి తిరిగి వారికి ఇచ్చివేయుటకు సిద్ధమయ్యారు. అలా వారు గ్రామ సర్పంచికి మరియు జిల్లా చైర్మన్ మెన్‌కు ఫోన్ చేసి ఆ ప్రాంతానికి రావడానికి ఒక అవకాశాన్ని ఇవ్వాలని, బంధిచ వద్దని, మొత్తం అప్పులన్నింటిని తీర్చివేస్తానని వేడుకున్నారు. మొత్తానికి కష్టపడి సంపాదించి ప్రజల ధనమును తిరిగి వారికి అప్పగించాలని లేనిచో కేసు పెట్టి జైలుకు పంపిస్తాను అనే నిబంధనతో ఆ గ్రామ సర్పంచ్ తిరిగి వారిని ఆ గ్రామానికి రావడానికి అనుమతినిచ్చాడు. మరల ఇలా తెలిపారు: అతడు తిరిగి వచ్చిన నాలుగు నెలలకు అతనికి హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి సందేశమును అందించడం

జరిగింది. ఫలితముగా వారు అహ్మదియ్య జమాఅత్‌ను స్వీకరించారు. ఆ తరువాత క్రమం తప్పకుండా చందా చెల్లించడం ప్రారంభించారు. ఇతర ప్రోత్సాహక చందాలలో కూడ పాల్గొనసాగారు. వాటిలో తప్పకుండా ఎంతో కొంత ధనమును చందాగా చెల్లించేవారు. వారు చందాలు చెల్లించడం వలన అల్లాహ్ తాలా ఎంతగా శుభములను అనుగ్రహించడనగా, కేవలం రెండు సంవత్సరాల సమయంలోనే అతనిపై ఉన్న అప్పు రెండు లక్షల డెలాసిల మొత్తాన్ని చెల్లించడమే గాకుండా, తన కోసం ఇక స్వంత ఇంటిని కూడ నిర్మించుకున్నాడు. అంతేగాకుండా మరల స్వంత వ్యాపారాన్ని కూడ ప్రారంభించారు, ప్రస్తుతం వారి వ్యాపారం గతంలో కన్న ఎక్కువ అభివృద్ధిలో కొనసాగుచున్నది. ఇవన్ని చందాల శుభములే అని స్వయముగా వారే తెల్పుతుంటారు.

ఆస్ట్రేలియా జమాఅత్ నుండి ఒక మహిళ సభ్యురాలు ఈ విధముగా తెలిపారు: మేము క్రొత్త ఇంటికి మకాం మార్చినటు వంటి సమయంలో మా ఆర్థిక పరిస్థితులు సరిగా లేకుండెను. కిరాయి కూడ ఎక్కువగానే ఉన్నది. ఇంట్లో నిత్యవసర సరుకులు కొనుగోలు చేయుటకు కూడ డబ్బులు లేకుండెను. మరోవైపు చందాల ఆర్థిక సంవత్సరం కూడ ముగిసిపోతున్నది. ఆ సమయంలో నేను దేవునిపై భారం వేసి ఉన్న కొద్దిపాటి డబ్బును చందాగా చెల్లించాను. వీరు పూర్తి ప్రాపంచిక పరిసర వాతవరణంలో ఉండే మహిళ సభ్యురాలు. పేద దేశంలో ఉంటున్న మహిళ కాదు. ఆపై వారు ఈ విధముగా దుఆ చేశారు: ఓ అల్లాహ్! ఎవరి ముందు చేతులు చాపకుండా చూడుము. నీవే స్వయముగా మా అవసరాలను తీర్చుము. మరల వారు ఇలా తెలిపారు: ఆ రోజు సాయంత్రం తన భర్త ఆఫీస్ నుండి ఇంటికి వచ్చాడు. వచ్చి రాగానే కొంత డబ్బును నాకు ఇస్తూ ఇలా అన్నాడు. ఈ రోజు నాకు నా అధికారి నుండి బోనస్ లభించినది. ఇది కేవలం నాకు మాత్రమే లభించినది. ఉ ద్యోగులలో ఇతరులకు ఎవరికి కూడ లభించలేదు. ఇది మనం చెల్లించిన చందాకు రెండు రెట్లు ఎక్కువ నగదు. మరల వారు ఇలా అన్నారు. ఇది నిశ్చయముగా అల్లాహ్ తాలా అనుగ్రహము మరియు అతని ఉపకారము. ఈ చర్యపై నేను ఆశ్చర్యపోయాను. తన మార్గంలో త్యాగం చేయువారిని అల్లాహ్ తాలా ఎన్నడు ఒంటరిగా వదిలి వేయడు అనే నమ్మకం నాకు కల్గింది.

ఇండియా భారత్ నుండి ఖమరొద్దీన్ గారు ఇలా వ్రాసారు: ఆర్థిక సంవత్సరపు చివరిలో ఇన్స్‌పెక్టర్ గారు నాజిం వఖ్ఫేజదీద్ గారితో కలసి కాలికట్ జమాఅత్‌లో పర్యటించారు. ఆ క్రమంలో ఒక అహ్మదియ్య మిత్రులు హనీఫ్ గారి ఇంటికి కూడ వెళ్ళాము. వారు ఎనమిది సంవత్సరాల క్రితం బైఅత్ చేశారు. చిన్న చిన్న కూలి పనులు చేసి జీవనం కొనసాగిస్తున్నారు. వారి ఇంటికి చేరుకున్న తరువాత వారి కుమారుడు మిద్‌లాల్ అలీ తన గళ్ళాపెట్టెను తీసుకవచ్చి అందులో ఉన్న నగదును వఖ్ఫే జదీద్ చందాగా చెల్లిస్తూ "ఆ నగదును సంవత్సరం పొడువుగా చందా వఖ్ఫే జదీద్‌లో చెల్లించుటకు కూడబెట్టినాను" అని తెలిపాడు. ఆ పెట్టెను తెరిచి చూడగా అందులో పెద్ద మొత్తంలో నగదు గలదు. అందుకు నాజీం గారు సాధారణముగా పిల్లలు తమకు ఇష్టమైన వస్తువులను కొనుగోలు చేయుటకు డబ్బులు దాచుకుంటారు, కాని నీవు దాచుకున్న డబ్బును చందా ఇస్తున్నావు. ఇలా ఎందుకు చేస్తున్నావు? అని అడిగి తెలుసుకోగా, భావరీత్య ఆ బాలుడు "అల్లాహ్ మరియు అతని ప్రవక్త మరియు ఖలీఫాలు దైవ మార్గంలో ఖర్చు చేయమని ఆదేశిస్తున్నారు. కావున నేను కూడ ఈ నగదును చందాగా చెల్లిస్తున్నాను" అని సమాధానం ఇచ్చాడు. అహ్మదియ్య పిల్లల క్రమశిక్షణ ఇది. జమాఅత్ పిల్లలకు ఈ విధముగా క్రమశిక్షణ నేర్పించినచో, ఇలాంటి ఆలోచనలు వారిలో కల్గినచో అహ్మదియ్య వ్యతిరేకులు వారికి ఏ విధముగా కూడ నష్టాన్ని చేకూర్చలేరు. వ్యతిరేకులు ఎంతశక్తి సామార్థ్యములను ప్రదర్శించిన కూడ అల్లాహ్ తాలా మాత్రం ఈ జమాఅత్‌ను ప్రపంచ వ్యాప్తముగా విస్తరింప జేయుటకు సృష్టించాడు. అందుకే అన్ని వేళలలో అల్లాహ్ తాలాయే ఈ జమాఅత్‌ను కాపాడు వస్తున్నాడు. ఒక తరం తరువాత మరో తరం మనస్సులో కూడ జమాఅత్ పట్ల ప్రేమాభి మానాలను, జమాఅత్ ఉద్దేశములను నెరవేర్చు ఉత్సాహంను కల్పిస్తున్నాడు.

తంజానియాకు చెందిన అమీర్ గారు ఈ విధముగా వ్రాసారు: ప్రక్క దేశమైన మలావి మన్‌కి మంగోచి జమాఅత్ నుండి ముఅల్లిమ్ గారు ఈ విధముగా వ్రాసారు: ఇబ్రాహీం అనే మిత్రులు మాంసపు వ్యాపారం చేసేవారు. ఈ సంవత్సరం వారు వఖ్ఫేజదీద్‌లో 5వేల 8 వందల మిలావిన్ కవాచాలను చందాగా చెల్లిస్తానని వాగ్దానం చేశారు. సంవత్సరం ప్రారంభం నుండి మధ్య మధ్యలో కొంత కొంత చెల్లిస్తూ వచ్చారు. డిసంబర్‌లో మిగిలిన వాగ్దానమును కూడ పూర్తి చేయవలసి ఉండెను. కాని దేశ పరిస్థితుల వలన వ్యాపారం ఆగిపోయింది. అయినా కూడ వారు అప్పు తీసుకొని చేసిన వాగ్దానం ప్రకారం పూర్తి చందాను చెల్లించారు. ఒక వారం తరువాత మరల వారు తమ వ్యాపారాన్ని ప్రారంభించడానికి ఒక మేకను కొనుగోలు చేశారు. కొన్ని రోజులలోనే అల్లాహ్ తాలా వారి వ్యాపారంలో ఏ స్థాయిలో శుభములను కల్పించారనగా వారి అప్పులన్ని తీరిపోయాయి. అనగా పేదవారు కూడ అల్లాహ్ తాలాపై నమ్మకాన్ని కల్గిఉంటూ త్యాగ స్ఫూర్తితో చందాలు చెల్లించినందుకు అల్లాహ్ తాలా వారిని చాలా అధికముగా అనుగ్రహించాడు. నేడు కూడ అనేక దేశాల పరిస్థితులు అదే విధముగా ఉన్నాయి. అయినా కూడ అల్లాహ్ తాలా వారి పరిస్థితులను మెరుగు పరిచాడు.

మలావీ జమాఅత్ మవాలా ముఅల్లిమ్ ఇట్లు వ్రాసిరి. ముటంబా గారని మా జమాఅత్‌లో ఒక వితంతువు మహిళ వున్నారు. ప్రతి సంవత్సరం వారు తమ స్థోమతిని బట్టి చందా చెల్లిస్తారు. ఈ సంవత్సరం వఖ్ఫె జదీద్ కొరకు వారు కొంత వాగ్దానము చేశారు. ఇతర మహిళల కంటే ముందే తమ చందా పూర్తిగా చెల్లించు అనుగ్రహము పొందారు. నేటి నుండి మీ పనులలో అల్లాహ్ తఆలా సహకరించునని వారికి రాత్రి స్వప్నములో తెలుపబడెను. కావున మరుసటి రోజు వారు ముఅల్లిమ్ వారి వద్దకు వచ్చి అదనపు చందా చెల్లించిరి. అప్పుడు వారిట్లు తెలిపిరి. చందా శుభము వలన అల్లాహ్ తఆలా నా పంటలో చాలా పెరుగదల చేసెను. నీకు అల్లాహ్ తఆలా సహకరించునని ఇప్పుడు అతడు స్వయంగా నాకు తెలిపెను. అల్లాహ్ తఆలా కొన్ని సార్లు ఏ విధంగా తక్షణమే విశ్వాసమును పెంచుటకు మార్గాలు సుగమం చేస్తాడో చూడండి.

క్రొత్త అహ్మదీయుల గురించి అల్బానియా ముబల్లిఘ్ ఇట్లు వ్రాసిరి. మేరిగ్లిన్ బేజా నామము గల ఒక మిత్రులు మూడు సంవత్సరముల క్రితం బైఅత్ చేశారు. జమాఅత్‌లో ప్రచార కార్యదర్శిగా సేవలందిస్తున్నారు. ఎంతో క్రియాశీలక యువకులు. ఒక రోజు వారు తమ వెంట డబ్బులతో నిండి వున్న ఒక డబ్బా పట్టుకొని వచ్చారు. దాని గురించి వారిట్లు తెలిపిరి. పొదుపు చేసిన డబ్బులను జమాఅత్ చందా కొరకు ఇందులో వేస్తాననే ఉద్దేశముతో ఈ డబ్బాను నేను వాహనములో పెట్టుకున్నాను. ఒక నెల వారు తీసుకొచ్చినప్పుడు అందులోని నగదుతో తమ కుమారుడు బ్జేరన్ బెజా యొక్క నాలుగు నెలల చందా వఖ్ఫె జదీద్, తహ్‌రీకె జదీద్ చెల్లించారు. మిగతా నగదుతో తమ చందా వఖ్ఫె జదీద్, తహ్‌రీకె జదీద్, అనివార్య చందాలు చెల్లించారు. ఇలా ప్రతి నెలా వారు డబ్బులతో నిండి వున్న ఆ డబ్బాను తీసుకొని వస్తారు. డిసంబర్ నెల చివరలో చివరి జుమా రోజున కూడ వారు ఒక భారీ నగదు వఖ్ఫె జదీద్‌లో చెల్లించారు. అహ్మదీయులైన తర్వాత అల్లాహ్ తఆలా శుభముల దృశ్యములను చూచినందున త్యాగము కొరకు ఒక ఉ త్సాహము ఏర్పడుతుండి.

ఇంగ్లాండ్ నుండి చీమ్ సదర్ జమాఅత్ ఇట్లు వ్రాసిరి. మా లక్ష్యమును చేరుకొనుటకు చాలా దూరములో వుంటిమి. ఇందుకు నేను తహజ్జుద్‌లో లేచి దుఆ చేసేవాడిని. ఫలానా కుటుంబమునకు చెందిన ఫలానా వ్యక్తిని మీరు సంప్రదించినచో మీకు చందా లభించునని ఒక రోజు నా భార్య నాకు తెలిపెను. కావున వారిని నేను సంప్రదించాను. వారు మా పేరు చెప్పకూడదని తెలుపుతు ఒక వెయ్యి పౌండ్లు చందా చెల్లించిరి. మరొక వెయ్యి పౌండ్లు తమ పిల్లల పేరున చెల్లించారు. ఇంకా మీకు అవసరమున్నచో చెప్పండని వారు వేడుకొనిరి.

ఇంగ్లాండ్ నుండే వఖ్ఫె జదీద్ కార్యదర్శి లజ్న ఇస్లామాబాద్ ఇట్లు వ్రాసిరి. యూనివర్సిటి నుండి గ్రాడ్యవేషన్ చేసిన తర్వాత పిల్లల సంరక్షణలో నిమగ్నమై వుంటిని. నా ఐదుగురు పిల్లలు ఎనిమిది సంవత్సరముల వయసుకు చేరుకున్నారు. చందాలన్ని నా భర్త ఆదాయము నుండే చెల్లించేవారు. నా ఖాతాలో పిల్లల సహాయ నిధి మాత్రమే వచ్చేది. నేను అల్లాహ్ మార్గములో ఎంత చెల్లించినా అది నిజమైన త్యాగము అనబడదని నేను భావించేదానిని. కావున నేను నా వ్యక్తిగత ఖాతా ద్వారా స్టాండింగ్ ఆర్డర్ ద్వారా చందా వసియ్యత్, తహ్‌రీకె జదీద్, వఖ్ఫె జదీద్‌తో పాటు నా దాది, చిన్నాన తరపున కూడ చందాలు చెల్లించడం మొదలు పెట్టాను. నా ఆదాయము మేరకు నిజమైన త్యాగము అనిపించేలా నేను ప్రతి నెల కిస్తులు పెట్టుకున్నాను. ఇదే నెలలో పిల్లల పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా ఉద్యోగము కొరకు పత్రము పెట్టుకున్నాను. ఎందుకనగా తదుపరి పని చేయుటకు కొంత అనుభవము అవసరముండెను. కాని సఫలము లభించే అవకాశము ఏ కోశాన కనిపించలేదు. నా ఖాతా నుండి మొదటి సారి చందా నగదు చెల్లించిన

మరునాడే నాకు పాఠశాల నుండి ఇంటర్వ్యూ కొరకు పిలుపు వచ్చెను. నా ఖాతా నుండి రెండవసారి చెల్లింపులు జరిగినప్పుడు పాఠశాల యాజమాన్యము నాకు అసిస్టెంట్ టీచర్ బదులు మరో కీలక బాధ్యత అప్పగించెను. దాని వలన నా ఆదాయము పది రెట్లు పెరిగినది. ఇదంతా అల్లాహ్ తఆలా మార్గములో త్యాగములు చేసిన ఫలితమే అని నాకు అర్థమైనది.

జర్మనీ నుండి ఫర్హాద్ ముబల్లిఘ్ గారిట్లు వ్రాశారు. లోకల్ జమాఅత్ వేజ్‌బాదన్‌లోని ఒక యువకుడు ఇట్లు తెలిపెను. వారు తహ్రీకె జదీద్ చందా చెల్లించి యుండిరి. వక్ఫె జదీద్‌లో చెల్లించాల్సిన డబ్బును కూడ తహ్రీకె జదీద్‌లో అదనపు చందా రూపంలో చెల్లించిరి. మీరు ఎనిమిది వందల యూరోలు పన్ను చెల్లించాలని ఇదే నెలలో పన్ను విభాగము నుండి ఉత్తరము అందినది. అయినను అప్పు చేసి పన్ను చెల్లిస్తానని భావించి నేను చందా వక్ఫె జదీద్ చెల్లించితిని. కొన్ని వారాల తర్వాత మేము మీ పత్రములను పునఃసమీక్షించాము, మీరు ఎలాంటి పన్ను చెల్లించాల్సిన అవసరం లేదు. మేమే మీకు నాలుగు వేల నాలుగు వందల యూరోలు తిరిగి ఇవ్వాలని పన్ను విభాగము నుండి నాకు ఉత్తరము అందినది. అనంతరం నా వాహనము ఒక రోడ్డు ప్రమాదానికి గురైనది. ఎవరో ఒకరు నష్టము కలిగించారు. అందుకు కూడ నాకు నాలుగు వేల ఏడు వందల యూరోలు లభించినవి. నేను కొంచెం ధైర్యము చేసి చందాను పెంచి, చెల్లించాను. అందుకు అల్లాహ్ తఆలా తగిన ఏర్పాట్లు చేసెను. దీనిని ఎవరైనా యాదృచ్ఛికమని అనవచ్చును. కాని ఒక విశ్వాసుడు మాత్రము ఇది అల్లాహ్ తఆలా శుభ ఫలితమని భావించును.

ఒక సోదరి తెలిపారని కెనడా సదర్ లజ్నా ఇట్లు వ్రాసిరి. మూడు సంవత్సరముల క్రితం వారి భర్త చదువు కొనుచుండిరి. కావున ఉద్యోగముతో పాటు ఇతర బాధ్యతలన్ని నాపై పడెను. తీరికలేని ఈ వరుస పనుల వలన వారు అనారోగ్యానికి గురైరి. ఇంతలోనే వక్ఫె జదీద్, తహ్రీకె జదీద్ చందాలు వ్రాయించు సమయము వచ్చినప్పుడు గతము కంటే రెట్టింపు చందాలు వ్రాయించిరి. కొంత కాలము తర్వాత వారు ఉద్యోగము కోల్పోయారు. తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురైరి. క్రెడిట్ కార్డు నుండి అవసరములు తీర్చుకుంటుండిరి. సంవత్సరం ముగింపులో చందా చెల్లించే సమయము వచ్చినప్పుడు విధిలేక అల్లాహ్‌పై భారము వేసి క్రెడిట్ కార్డు నుండే చందా చెల్లించిరి. అదే రోజులలో వారు దైవ మహిమ చూసిరి. వారి క్రెడిట్ కార్డుకు ప్రొటెక్షన్ ఇన్సురేన్స్ వున్నట్లు తెలిసినది. అనగా వారు తమ ఉద్యోగము కోల్పోయినచో అందుకు వినతి పత్రము ఇవ్వవచ్చును. ఇలా వారి క్రెడిట్ కార్డు ద్వారా తీసుకున్న నగదు మొత్తం చెల్లించుటకు మార్గము సుగమం అయ్యెను. ఇంతలోనే వారికి గత ఉద్యోగము కంటే మెరుగైన క్రొత్త ఉద్యోగము కూడ లభించినది. ఆర్థిక పరిస్థితులు మెరుగైనవి. కావున గతం కంటే ఎక్కువ అనివార్య చందా చెల్లించడం మొదలు పెట్టారు. ఐచ్ఛిక చందాలను కూడ పెంచారు. ఇదే సమయంలో వారి భర్త చదువు కూడ పూర్తి అయినది. వారికి కూడ ఉద్యోగము లభించినది. ఇప్పుడు ఆమె ఉద్యోగము వదులుకున్నది. భర్త ఉద్యోగముతోనే అవసరాలన్ని పూర్తి అవుతున్నాయి.

ఇండోనేషియా ముబల్లిఘ్ గారిట్లు వ్రాసిరి. ఇక్కడ అమీన్ గారి కుటుంబ సభ్యులు రమజాన్ నెలలోనే తమ వక్ఫె జదీద్, తహ్రీకె జదీద్ చందాలు పూర్తిగా చెల్లించాలని కోరుకునేవారు. ఈ సంవత్సరం ఆదాయం తగ్గినందున చందాలు పూర్తిగా చెల్లించుట అసాధ్యముగా కనిపిస్తుండెను. ఇంకా ముబల్లిఘ్ గారిట్లు వ్రాసిరి. రమజాన్ నెలలో ఉపవాసములు వున్నట్లు నేను స్వయంగా వారిని చూశాను. వారు ప్రతి రోజు తమ కుటుంబ సభ్యులతో కలిసి పర్వత ప్రాంతములో నాలుగు కిలోమీటర్ల దూరములో వున్న తమ క్యాండల్ నెట్‌లోని పొలం వద్దకు వెళ్ళి తమ చందాలు ఎల్లించాలని పనులు చేసేవారు. ఇలా వారు రమజాన్ నెలలోనే తమ రెండు లక్షల చందాలు చెల్లించిరి. ఇంతటి నగదు తీవ్రంగా శ్రమించనిదే పొదుపు చేయడం వారికి చాలా కష్టమైన విషయము. మీరు ఉపవాసములు వుంటూ ఇంత కష్టము ఎందుకు పడుతున్నారని నేను వారిని ప్రశ్నించాను. బదులుగా వారిట్లనిరి. నేను నా కుటుంబ సభ్యులు వర్తమాన ఖలీఫా ఆదేశములను పాటిస్తు అల్లాహ్ తఆలా ప్రీతిని పొందాలని మాత్రమే ఆశిస్తున్నాను.

బుర్కీనాఫాసులో ఇకాయా అని ఒక జమాఅత్ వుంది. అక్కడ నయానపా గారని ఒక మిత్రులు వున్నారు. వారు బైఅత్ చేసి పది సంవత్సరములు దాటినవి. కాని చందాలు చెల్లించుటలో వెనుకబడి వుండిరి. ఇంట్లో అధిక శాతం వ్యాధులతో పాటు ఇబ్బందులు ఏర్పడేవి. కొంత కాలము నుండి వారు చందాలలో ప్రత్యేకంగా తహ్రీకె జదీద్, వక్ఫె జదీద్ చందాలు క్రమం తప్పకుండా చెల్లించడం మొదలు పెట్టారు. తద్వారా అల్లాహ్ తఆలా దయతో వారి కుటుంబములో ఆర్థిక ఇబ్బందులు దూరము కావడమే కాక రోగాల నుండి కూడ అల్లాహ్ తఆలా వారికి స్వస్థత కలిపించెను. కావున ఈ సంవత్సరం వారు వక్ఫె జదీద్‌లో మరింత ఉత్సాహముతో చందా చెల్లించారు. వారికి పనులు ఇవ్వని వారు సైతం వారి వద్దకు వచ్చి వారికి కాంట్రాక్టు పనులు ఇవ్వడం మొదలు పెట్టారు. వక్ఫె జదీద్ శుభము వల్లనే అల్లాహ్ తఆలా ధనమును పెంచెనని ఇద్రీస్ గారు తెలిపిరి. ఋణమును పెంచి తిరిగి ఇచ్చుటలో అల్లాహ్ తఆలా ఉదాహరణలు ఇవి. ఇక్కడ కొన్ని సంఘటనలను మాత్రమే నేను చెప్పాను. ఇంకా అనేక సంఘటనలు వున్నవి. అల్లాహ్ తఆలా ఎల్లప్పుడు జమాఅత్ సభ్యులతో ఇలాగే వ్యవహరించుగాక! తద్వారా వారు వినయము, విశ్వసనీయతతో త్యాగములు సమర్పింతురు గాక! అల్లాహ్ తఆలా తన శుభముల దృశ్యములను చూపించు గాక!

ఇప్పుడు నేను వక్ఫె జదీద్ క్రొత్త సంవత్సరమును ప్రకటిస్తు గత సంవత్సరపు కొన్ని గణాంకాలను తెలుపుతున్నాను. అల్లాహ్ తఆలా కృపానుసారము 63వ సంవత్సరం 31 డిసెంబర్ 2020 తేదీన ముగిసినది. 64వ సంవత్సరం జనవరి మొదటి తేదీ నుండి మొదలైనది. అల్లాహ్ తఆలా దయానుసారము ఈ సంవత్సరం ఒక కోటి ఐదు లక్షల ముప్పై వేల పౌండ్ల త్యాగము సమర్పించు అనుగ్రహము జమాఅత్‌నకు కలిగినది. గత సంవత్సరం కంటే ఎనిమిది లక్షల 87 వేల పౌండ్లు అధికం. అల్‌హందులిల్లాహ్. ఇది ఒక మానవుని కృషి ఫలితం కాదు. కేవలం అల్లాహ్ తఆలా కృప మాత్రమే.

ఈ సంవత్సరం కూడ ప్రపంచవ్యాప్త జమాఅత్‌లలో ఇంగ్లాండ్ వసూలుపరంగా మొదటి స్థానంలో నిలిచినది. అల్లాహ్ తఆలా దయానుసారము ఈ సంవత్సరం వారు చాలా పెంచుకున్నారు. ఇంగ్లాండ్‌లోని లజ్నా ఇమాఇల్లాహ్ అల్లాహ్ తఆలా కృపానుసారము చాలా కష్టపడుతున్నారు. ఈ సంవత్సరం పెరుగదలను చూడగా లజ్నా (స్త్రీల) మాదిరిగా పురుషులు కూడ కష్టపడ్డారని తెలుస్తుంది. రెండవ స్థానములో జర్మని వుంది. వీరు కూడ చాలా పెంచారు. కాని ఇంగ్లాండ్ కంటే వీరు చాలా వెనకబడి వున్నారు. కరెన్సీ (ద్రవ్యం) వలన పాకిస్తాన్ జమాఅత్‌లలో చాలా వెనుకబడి పోయింది. అయినను మూడవ స్థానములోనే వుంది. దేశ కరెన్సీ పరంగా చూసినచో ఇక్కడ కూడ అభివృద్ధి కనిపిస్తుంది. ప్రజలు త్యాగాలు సమర్పిస్తున్నారు. పాకిస్తాన్‌లో ప్రాణ త్యాగము కూడ ఇవ్వబడుతుంది. ధన త్యాగము కూడ ఇవ్వబడుతుంది. మానసిక త్యాగము ఇస్తున్నారు. వరుసగా టార్చర్‌నకు గురవుతున్నారు. అల్లాహ్ తఆలా వీరి కొరకు కూడ సౌలభ్యములను కలిగించుగాక! కెనడా నాలుగవ స్థానములో వుంది. అనంతరం భారత్, ఆస్ట్రేలియా, మిడిల్ ఈస్ట్‌లోని ఒక జమాఅత్, అనంతరం ఇండోనేషియా, ఘానా నిలిచినవి. ఘానా కూడ ఇప్పుడు ఆఫ్రికన్ దేశములలోనే కాక పెద్ద దేశములకు పోటీగా నిలుస్తు మొదటి పది జమాఅత్‌ల పట్టికలో చేరినది.

తలసరి వసూలా పరంగా అమెరికా ప్రథమ స్థానంలో నిలువగా తర్వాత స్విట్జర్‌ల్యాండ్, తర్వాత ఇంగ్లాండ్ నిలిచినవి.

ఆఫ్రికాలో మొత్తమ్మీద వసూలు పరంగా ఘానా ప్రథమ స్థానంలో నిలువగా అనంతరం రెండవ స్థానంలో మారీషస్, నైజేరియా, బుర్కీనాఫాసు, తన్జానియా, సీరాలియోన్, గేంబియా, కీన్యా, మాలీ, బేనిన్ నిలిచినవి.

వీరి చందాదారుల సంఖ్య 14 లక్షల 52 వేలు.

వసూలుపరంగా ఇంగ్లాండ్‌లోని మొదటి పది పెద్ద జమాఅత్‌లు ఇట్లు గలవు. ఫారన్ హమ్ మొదటి స్థానంలో అనంతరం ఇస్లామాబాద్ రెండవ స్థానంలో, వూస్టర్ పార్క్ మూడవ స్థానంలో, పట్నీ నాలుగవ, బర్‌మింగమ్ సౌత్ ఐదవ, జలింఘమ్ ఆరవ, సౌత్ మీచ్ ఏడవ, మస్జిద్ ఫజల్ ఎనిమిదవ, బర్‌మింఘహ వెస్ట్ తొమ్మిదవ, న్యూ మోల్డన్ పదవ స్థానంలో నిలిచినవి.

వసూలుపరంగా మొదటి ఐదు రీజన్లు ఇట్లు గలవు. మొదటి స్థానంలో బైతుల్ ఫుతూహ్, అనంతరం మస్జిద్ ఫజల్, ఇస్లామాబాద్, మిడ్‌ల్యాండ్స్, బైతుల్ ఇహ్సాన్.

అత్ఫాల్ కార్యాలయము పరంగా మొదటి పది జమాఅత్‌లు ఇట్లు గలవు. మొదటి స్థానంలో ఫారన్‌హమ్, ఇస్లామాబాద్, రోహిమ్టన్ వెల్, బైతుల్ ఫుతూహ్, మచల్ పార్క్, గాస్కో చీమ్, గిల్‌ఫర్డ్, వూస్టర్ పార్క్, బర్‌మింఘమ్ సౌత్.

చిన్న జమాఅత్‌లలో వసూలు పరంగా మొదటి పది జమాఅత్‌లు ఇట్లు గలవు. హమిమ్టన్ స్పా, సిపన్ వ్యాలీ, బూరన్ మిథ్, బ్రిటన్, మోటర్‌నెట్, పీటర్‌బ్రా, కొంట్రీ, ఎడంబరా, కేత్లీ, స్వాన్సీ.

జర్మన్ లోకల్ ఐదు జమాఅత్‌లు. హేంబర్గ్ మొదటి స్థానంలో ఫ్రంక్‌ఫర్ట్, వీజ్‌బాదన్, గ్రాస్, డిట్సన్‌బాఖ్ తర్వాతి స్థానంలో నలిచినవి.

చందా బాలిఘూన్ వఖ్ఫె జదీద్ జర్మనీలోని మొదటి పది జమాఅత్‌లు ఇట్లు గలవు. రివీదర్ మార్క్ నోయిస్, రివీదర్ మార్క్, నోయిస్, నేదా, మహ్దీ ఆబాద్, మాయిన్స్ క్లో బ్లైన్స్ హనావ్ లాంగన్ ఫ్లోరిన్జమ్ బెన్జ్ హాయిమ్ పనీ బర్గ్.

అత్ఫాల్ కార్యాలయములోని మొదటి ఐదు రిజన్స్ ఇట్లు గలవు. హేసన్ రోద్ వెస్ట్, హేస్ వీటే రాయిన్, ల్యాండ్ ఫాల్స్ వెస్ట్ ఫాలిన్ టాన్స్.

పాకిస్తాన్‌లోని మొదటి మూడు జమాఅత్‌లు. మొదటి స్థానంలో లాహోర్, రెండవ స్థానంలో రబ్వా మూడవ స్థానంలో కరాచీ. చందా బాలిఘూన్‌లో జిల్లాల స్థానములు ఇట్లు గలవు. ఇస్లామాబాద్ మొదటి స్థానంలో, రావల్‌పిండి రెండవ స్థానంలో, మూడవ స్థానంలో సర్‌గోధా, అనంతరం గుజ్రాత్, గుజ్రాన్‌వాలా, ఉమర్‌కోట్, హైద్రాబాద్, పిశావర్, మీర్‌పూర్ ఖాస్, డేరా ఘాజీ ఖాన్.

మొత్తం వసూలు పరంగా మొదటి పది జమాఅత్‌లు ఇట్లు గలవు. డిఫెన్స్ లాహోర్, ఇస్లామాబాద్ షెహెర్ టౌన్ షిప్ లాహోర్. క్లిఫ్టన్ కరాచీ దారుజ్జిక్ర్, లాహోర్ గుల్‌షన్ ఆబాద్ కరాచీ సమన్ ఆబాద్ అజీజాబాద్ కరాచి రావల్పిండి షెహెర్ అల్లామా ఇఖ్బాల్ టౌన్ లాహోర్.

పాకిస్తాన్ అత్ఫాల్‌లోని మూడు పెద్ద జమాఅత్‌లు ఇట్లు గలవు. లాహోర్ మొదటి స్థానంలో కరాచీ మూడవ స్థానంలో రబ్వా నాలుగవ స్థానంలో. అత్ఫాల్ కార్యాలములోని జిల్లాల స్థానములు ఇట్లు గలవు. ఇస్లామాబాద్ గుజ్రాన్‌వాలా, సర్‌గోధా, షేఖూపూరహ్, ఫైసల్‌ఆబాదాన్, డేరా ఘాజీఖాన్, గుజ్రాత్, ఉమర్ కోట్, నారూవాల్, బహావల్‌నగర్.

కెనడాలోని పది పెద్ద జమాఅత్‌లు ఇట్లు గలవు. మొదటి స్థానంలో వాన్, అనంతరం పీస్ విలేజ్ మరల వేంకూర్ మరల బ్రహ్మన్‌టన్ వెస్ట్ మరల టొరంటూ వెస్ట్, కెనడాలోని మొదటి పది పెద్ద జమాఅత్‌లు. బ్రెడ్ ఫోర్డ్, దర్‌హమ్ మిల్టన్, ఈస్ట్ ఎడ్‌మిల్టన్ వెస్ట్, విండ్‌సర్ మిల్టన్ వెస్ట్, రజైనా, ఈట్వా వెస్ట్ ఏడ్రి ఏబట్స్ ఫోర్డ్.

అత్ఫాల్ లోని మొదటి జమాఅత్‌లు ఇట్లు గలవు. వాన్ మొదటి స్థానంలో మరల టొరంటో వెస్ట్, మరల పీస్ విలేజ్, కేల్గిరి, మరల బర్‌హమ్టన్ వెస్ట్, అత్ఫాల్‌లోని జమాఅత్‌లు బ్రెడ్ ఫోర్డ్ మొదటి స్థానంలో మరల దర్‌హమ్ మరల మిల్టన్ వెస్ట్, మరల మిల్టన్ మౌంటేయిన్.

వసూలుపరంగా అమెరికాలోని మొదటి జమాఅత్‌లు ఇట్లు గలవు. మెరీల్యాడ్ మరల లాస్ ఏంజలిస్ మరల సీటల్ మరల సిలికన్ వ్యాలీ మరల బోస్టన్ మరల ఆస్టన్ ఓష్ కోష్ సీరాకోస్ రాచస్టర్ మేనీసోటా.

అత్ఫాల్ పరంగా మొదటి పది జమాఅత్‌లు ఇట్లు గలవు. మెరీల్యాండ్ లాస్ ఏంజలిస్ సీటల్ మరియు న్యాండ్ వస్లీ, సిలికాన్ వ్యాలీ, ఓస్టన్ ఓష్ కోష్ మెసూటా లాస్ వేగస్ ఫిష్ బర్గ్.

భారత దేశములోని మొదటి పది రాష్ట్రములు ఇట్లు గలవు. మొదటి స్థానంలో కేరళ తర్వాత తమిళనాడు, జమ్ము కశ్మీర్, తెలంగాణ, కర్ణాటక, ఒడిశా, పంజాబ్, వెస్ట్ బంగాల్, ఢిల్లీ, ఉత్తర ప్రదేశ్. మొదటి పది జమాఅత్‌లు ఇట్లు గలవు. కోయంబత్తూర్, ఖాదియాన్, పత్తపిరియమ్, హైద్రాబాద్, కొల్కత్తా, మంగళూరు, కాలీకట్, కన్నూర్ టౌన్, రిషి నగర్, కేరంగ్.

ఆస్ట్రేలియాలోని మొదటి పది జమాఅత్‌లు ఇట్లు గలవు. మెల్‌బోర్న్ లాంగ్ వారన్ కాసిల్ హిల్ మాస్డన్ పార్క్ మెల్‌బోర్న్ బేరూక్ ఎడిలేడ్ సౌత్ మౌంట్ రుయిట్ పజ్‌త్ పీజ్‌త్ పరత్ లోగన్ ఈస్ట్ బ్లాక్ టౌన్ ఎడిలేడ్ సౌత్ పరత్ మరియు కేన్‌బ్రా.

అత్ఫాల్‌లోని ఆస్ట్రేలియా మొదటి జమాఅత్‌లు ఇట్లు గలవు. మెల్‌బోర్న్ లాంగ్ ఎడిలేడ్ మెల్‌బోర్న్ బేరూక్ మౌంట్ డ్రౌట్ లోగన్ ఈస్ట్ పీన్‌జ్‌త్ కాసిల్ హిల్ మెల్‌బోర్న్ ఈస్ట్ పరత్ మరియు ఎడిలేడ్ వెస్ట్.

త్యాగములు సమర్పించు వీరందరి ధనము, కుటుంబములో అల్లాహ్ తఆలా అనంత శుభము కలిగించుగాక! వీరికి ఆధ్యాత్మిక ప్రగతి కూడ అందించుగాక! దైవ హక్కులు, ప్రజల హక్కులను వీరు చెల్లింతురు గాక! ప్రస్తుతం నేను పాకిస్తాన్ అహ్మదీయుల కొరకు ప్రత్యేకంగా దుఆలు చేయాలని సూచిస్తున్నాను. అల్లాహ్ తఆలా వారి కష్టములను దూరము చేయుగాక! వ్యతిరేకుల చేతల ద్వారా వారికి నష్టము కలుగకుండా చేయుగాక! సవరణ అదృష్టములేని వ్యతిరేకులను త్వరగా శిక్షించుగాక! ఖైదీల విడుదలకు త్వరగా ఏర్పాట్లు చేయుగాక! ఇందులో అల్‌జజాయిర్ (దీవుల) ఖైదీలు కూడ వున్నారు. అల్‌జజాయిర్ లో తీవ్ర వ్యతిరేకత వుంది. వారి కొరకు కూడ దుఆలు చేయండి. అల్లాహ్ తఆలా వారికి సైతం శాంతి ప్రసాదించుగాక! దుఆలు, నవాఫిల్, దానముల వైపు ప్రత్యేకంగా దృష్టి సారించండి. పాకిస్తాన్‌లోని పరిస్థితులు శాంతిపరంగా మంచిగా లేవు. వారి కొరకు కూడ దుఆలు చేయండి. అక్కడ అల్లాహ్ తఆలా శాంతిని స్థాపించుగాక! ఒకరు మరొకరిని హత్య చేయుటకు పూనుకున్నారు. తీవ్రవాదము, పీడనము, అశాంతిని అల్లాహ్ తఆలా త్వరగా అంతము చేయుగాక! ప్రజలకు నిస్వార్థ సేవలందించుటకు, న్యాయముగా వ్యవహరించుటకు అల్లాహ్ తఆలా అక్కడి నిర్వహకులకు, ప్రభుత్వమునకు తెలివితేటలు ప్రసాదించుగాక! ఇంకా ప్రపంచ పరిస్థితులు కూడ చాలా వేగంగా క్షీణిస్తున్నాయి కావున పరిస్థితులు మెరుగుపడుటకు కూడ దుఆలు చేయండి. అల్లాహ్ తఆలా సర్వ మానవాళిని కరుణించుగాక!

--- ఖుత్బా సానియా ---

హజ్రత్ నాఫిఅ ఇలా ఉల్లేఖించారు: హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ రజి ఇలా తెల్పినారు: ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒకసారి తమ ఒక స్వప్నాన్ని ఈ విధముగా వినిపించారు. ఒక రాత్రి నేను ఒక స్వప్నంను చూశాను. అందులో నేను పవిత్రమైన కాఅబ వద్ద నిలబడి యున్నాను. ఆ సమయంలో గోదమ రంగు గల ఒక అందమైన వ్యక్తి అతని వెంట్రుకలు భుజాల వరకు వ్రేలాడుతున్నాయి, వెంట్రుకలు చక్కగా, నిగనిగా లడుచున్నాయి, వాటి నుండి నీళ్ళు కూడ రాలుచున్నాయి. ఆ వ్యక్తి తన రెండు చేతులను ఇద్దరు వ్యక్తుల భుజాలపై పెట్టి కాఅబ ప్రదక్షణలు చేస్తున్నాడు. ఇతడు ఎవరు? అని నేను అడుగగా, మరియమ్మ కుమారుడైన ఏసు అని ప్రజలు సమాధానమిచ్చారు. మరల నేను ఆ వ్యక్తి వెనకాల మరో వ్యక్తిని చూశాను. అతని వెంట్రుకలు రింగులు తిరిగి ఉన్నాయి,శరీరము మందముగా ఉన్నది, కుడి కన్ను గ్రుడ్డిగా ఉన్నది. ఇబ్నే ఖతన్‌ను పోలినట్లుగా ఉన్నాడు. ఆ వ్యక్తి ఒకే వ్యక్తి యొక్క రెండు భుజాలపై తమ చేతులను వేసి కాఅబ ప్రదక్షణలు చేస్తున్నాడు. ఇతడు ఎవరు? అని నేను అడుగగా, మసీహ్ దజ్జాల్ అని ప్రజలు సమాధానమిచ్చారు. (నోట్: స్వప్నంలో హుజూర్ (స)కు చూపించిన దృశ్యంలో కాఅబ ప్రదక్షణల అర్థమేమనగా, మసీహ్ కాఅబను కాపాడుతూ, కాఅబ వైభవాన్ని చాటుటకు ప్రయత్నిస్తున్నారు, కాని దజ్జాల్ మాత్రం కాఅబ ప్రతిష్టను దెబ్బతీయాలని చూస్తున్నది).

(బుఖారి కితాబుల్ అన్బియా, హదీఖతుస్సాలిహీన్, మలిక్ సైఫుర్రహ్మాన్ గారు, హదీస్ 944).

హజ్రత్ అనస్ రజి ఇలా ఉల్లేఖించారు: ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు: కఠినముగా వ్యవహరించినచో ప్రపంచంలో క్షీణదశలు వచ్చును. ప్రజలు పిసినారులుగా మారుదురు. దుష్టులు ప్రళయ దిన దృశ్యాలను వీక్షించెదరు. అలాంటి సంక్లిష్ట కాలంలోనే అల్లాహ్ తాలా అవతారుడు బహిర్గతమవును. ఈసా (అ) కాకుండా మరెవరు కూడ మహ్ది కాలేరు. (అనగా మసీహ్(అ)యే మహ్దిగా కొనసాగుతారు. ఎందుకనగా మహ్ది వ్యక్తిగతముగా మరొకరు కారు.)

(ఇబ్నే మాజా, బాబ్ షిద్దతు జ్జమాన్, హదీఖతుస్సాలిహీన్, హదీస్ 954).

**ఇమామ్ వాఖ్యములు**

**"ఇస్లాం నిజమైన విజ్ఞానమును ప్రసా దించును. తద్వారా మానవుని నేర జీవితము మృతి చెందును"**
**(మల్ఫూజాత్ సంపుటి 4 పుట 344)**

దుఆ ఆశించువారు: *Muhammad Nazeer Ahmad sb, Ameer Zila warangal, (Telangana)*

**ఇమామ్ వాఖ్యములు**

**"ఇస్లాం నిజమైన విజ్ఞానమును ప్రసా దించును. తద్వారా మానవుని నేర జీవితము మృతి చెందును"**
**(మల్ఫూజాత్ సంపుటి 4 పుట 344)**

దుఆ ఆశించువారు: *Darga sb, jamat AhmadiyyaVizag (A.P)*

(గత సంచిక తరువాయి భాగం)

అల్లాహ్ తాలా ఇరువర్గీయులకు సమాజంలో ప్రేమాభిమానాల వాతవరణాన్ని నెలకొల్పు అవకాశంను కల్పించుగాకా!, వారు ఏ వర్గానికి చెందిన వారైనను అనగా ముసల్మానులైనను, క్రైస్తవులైనను, యూదులైనను మరే ఇతర మతాలకు చెందిన వారైనను మానవత్వ విలువలను దృష్టి యందుంచుకొని ఇతరుల మనోభావాలకు అనుగుణముగా నడుచుకొను భాగ్యమును కల్పించుగాకా!.

హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు మరల ఇలా తెల్పినారు: శాంతిసందేశం చాలా ప్రాముఖ్యతను కల్గి ఉంటుందనే విషయాన్ని ఎం.పి.ఏ గారు కూడ తెలిపారు. శాంతి సందేశహరులకు ఈ ప్రాంతం స్వాగతం పలుకుతుంది. ఇది కేవలం ఈ ప్రాంతంలోనే కాదు, ప్రపంచంలోని అన్నిచోట్ల వివేకవంతులు ఉన్న ప్రాంతాలలో శాంతి సందేశానికి, ప్రేమాభిమానాలకు స్వాగతాలు పలుకుతారు. స్వాగతించాలి కూడ. ఈ విషయంలో కూడ నేను ఈ నగర ప్రజలను అభినందిస్తున్నాను. మీరు సహనంతో శాంతియుత వాతవరణాన్ని కోరుకుంటున్నారు. మమ్ములను, అహ్మదియ్య జమాఅత్ సభ్యులను, శాంతి కాములకు, ప్రేమ సందేశంను అందించువారికి మీ నగరంలో ప్రార్ధనలు చేసుకొనుటకు అనుమతినిచ్చినందుకు కృతజ్ఞతలు తెల్పుచున్నాను.

మరల హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ ఇలా తెల్పినారు: ప్రక్క నగరపు మేయర్ గారు కూడ తమ అభిప్రాయాలను వ్యక్త పర్చినారు. వారు తెల్పిన విషయాలను నేను అనువాదంలో విన్నాను. అందులో వారు మతానికి అంత ప్రాధాన్యత లేదని, శాంతి సామరస్యతలకే అధిక ప్రాధాన్యత ఉన్నదని తెల్పినారు. పరస్పర సంబంధాలకు అధిక ప్రాధాన్యత గలదు. నిశ్చయముగా నా దృష్టిలో మాత్రం ధర్మానికే అధిక ప్రాధాన్యత గలదు. కాని ఆ ప్రాధాన్యతతో పాటు మానవత్వపు విలువలకు కూడ చాలా ప్రాధాన్యత ఉన్నదని నమ్ముతాను. అందుకే జమాఅత్ సభ్యులకు ఈ విషయాన్ని గూర్చి పదే పదే తెలియపర్చడం జరుగుతుంది. ఇవే ఇస్లాం బోధనలు. గతంలో కూడ నేను తెలిపాను: ఒకవేళ ఏ ధర్మమైన మానవ విలువలను పట్టించుకోనిచో అట్టి ధర్మము ధర్మ హక్కులను నెరవేర్చుతుందని చెప్పుకోలేము. ఇతరుల హక్కులను గూర్చి ప్రస్తావించని ఇలాంటి మతాలు ఎలాంటి ప్రయోజనాన్ని చేకూర్చవు. కావున కొన్ని చోట్ల కొన్ని సందర్భాలలో మానవ హక్కులను చెల్లించినచో అది ఆరాధనల పరిగణలోకి వచ్చును. ఇదే స్వచ్ఛమైన ధర్మపు బోధనలు. ఇవే మా ధర్మపు బోధనలు. ఆరాధనలు అనగా కేవలం మస్జిద్‌కు వచ్చి నమాజ్‌లు సలుపడం కాదు. మానవ సేవ చేయడం, వారి హక్కులను చెల్లించడం. ఎవరైతే ఈ మనవ సేవలు చేయకుండా కేవలం నమాజ్‌లు సల్పుచూ, ఖుర్ఆన్ పారాయణం చేసినచో వారి నమాజ్‌లు స్వీకరించబడవు. కావున ఒకవేళ మీరు రెండు రకాల హక్కులను అనగా ఒకటి మీ సృష్టి కర్త ఆరాధనల హక్కును మరియు అతని ప్రాణకోటి హక్కులను చెల్లించనిచో మీ ప్రార్ధనలు ఎలాంటి ఫలితాలను అందించలేవని అల్లాహ్ తాలా మనకు తెల్పుచున్నాడు. మీ ధర్మపు బోధనలు కూడ నిష్ప్రయోజనమే. మీకు మీరు ఒక ధర్మముకు చెందిన వారమని చెప్పుకోవడం కూడ ఫలితరహితమే.

హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ ఇలా తెలిపారు: ఈ బోధనలనే అహ్మదియ్య జమాఅత్ ప్రపంచంలోని అన్ని ప్రాంతాలలో వ్యాపింప జేయుటకు కృషి చేస్తుంది. ఈ కారణం చేతనే " అందరిని ప్రేమించు – ఎవ్వరిని ద్వేషించకు" అనే నినాదంతో ముందుకు వెళ్ళుతుంది. ఈ అంశం కొరకే మేము మస్జిద్‌లను నిర్మిస్తుంటాము. మస్జిద్‌ను నిర్మించి తద్వారా అహ్మదియ్య జమాఅత్‌ను అధిక పరిచయం చేయడం జరుగుతుంది. ఈ మస్జిద్ నిర్మాణం పూర్తి అయిన తరువాత జమాఅత్ పరిచయం ఇంకా ఎక్కువ స్థాయిలో వ్యాపిస్తుందని ఆశిస్తున్నాను. ఇన్షా అల్లాహ్, ప్రజల హృదయాలలో ఉన్నటు వంటి చిన్న చిన్న అనుమానాలు కూడ ఇన్షాఅల్లాహ్ త్వరలోనే దూరమవుతాయని ఆశిస్తున్నాను.

మరల హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ ఇలా తెల్పినారు: సహాయ సహకారములు అందించిన మీ అందరికి అల్లాహ్ తాలా ఉత్తమ ప్రతిఫలములను నొసంగును గాకా!, ఈ మస్జిద్ నిర్మాణం పూర్తి అయిన తరువాత ఈ మస్జిద్ హక్కులను పూర్తిగా చెల్లించు భాగ్యమును, ఇక్కడి ప్రజల హక్కులను చెల్లించు భాగ్యమును, మానవ విలువలను గౌరవించు భాగ్యమును అల్లాహ్ తాలా ఇక్కడి అహ్మదీయులకు అందించుగాకా!. అప్పుడే వారి ప్రార్ధనలు ఆమోదించబడుతాయి. అల్లాహ్ తాలా అందరికి ప్రతిఫలములను నొసంగుగాకా!. జజాకుముల్లాహ్!.

హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ గారి ఈ ప్రసంగం మధ్యాహ్నం రెండు గంటల వరకు కొనసాగింది. ప్రసంగం తరువాత హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ గారు మస్జిద్ బైతుస్సలామును శంకుస్థాపన చేయు ప్రాంతానికి చేరుకున్నారు.

హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ దుఆలతో పాటు ఇటుకను అమర్చుతూ శంకుస్థాపన కార్యక్రమమును ప్రారంభించారు. ఆ తరువాత ఈ క్రింది జమాఅత్ పదవి దారులకు మరియు జమాఅత్ సభ్యులకు ఒక్కొక్క ఇటుక అమర్చుభాగ్యము లభించినది.

(1) గౌ॥ అబ్దుల్లాహ్ వాగస్ హౌజర్ గారు, జాతీయ అధ్యక్షులు.
(2) గౌ॥ కౌంటి కమిష్నర్ గౌ॥ థామస్ జెమ్‌కే గారు.
(3) గౌ॥ మైకెల్ స్క్లెఫ్లర్ గారు, పార్లమెంట్ సభ్యులు.
(4) గౌ॥ మైకెల్ ఎస్కేన్ గారు, హెమర్ నగర మేయర్.
(5) గౌ॥ అబ్దుల్ మాజిద్ తాహిర్ ఎడిష్నల్ వకీలుల్ తబ్షీర్.
(6) గౌ॥ హైదర్ అలీ జఫర్ గారు జర్మని మిష్నరి ఇంచార్జ్.
(7) గౌ॥ ముబారక్ అహ్మద్ జఫర్ గారు, ఎడిష్నల్ వకీలుల్ మాల్.
(8) గౌ॥ మునీర్ అహ్మద్ జావేద్ గారు, ప్రైవేట్ సెక్రటరి.
(9) గౌ॥ సయ్యద్ సల్మాన్ షా గారు రిజనల్ ముబల్లిఘ్.
(10) గౌ॥ చౌద్రీ ఇఫ్తిఖార్ అహ్మద్ గారు, సదర్ మజ్లిస్ అన్సారుల్లాహ్ జర్మని.
(11) గౌ॥ హస్నాత్ అహ్మద్ గారు సదర్ మజ్లిస్ ఖుద్దాముల్ అహ్మదియ్య జర్మని.
(12)గౌ॥ అమతుల్ హై గారు, సదర్ లజ్నా జర్మని.
(13)గౌ॥ హిదాయతుల్లాహ్ గారు, తాలిముల్ ఖుర్ఆన్, వఖ్ఫే ఆర్జి.
(14) గౌ॥ చౌద్రీ అజ్మత్ అలీ గారు, రిజనల్ అమీర్.
(15) గౌ॥ రవూఫ్ అహ్మద్ గారు సదర్ జమాఅత్ ఏజాలూన్.
(16) గౌ॥ తాహిర్ మహ్మూద్ గారు, సెక్రటరి మాల్, జియాఫత్.
(17) గౌ॥ అబ్దుల్ మాలిక్ గారు, ఎజాలూన్ జమాఅత్ సభ్యులు.
(18) గౌ॥ ముహమ్మద్ సాధిఖ్ నాసిర్ గారు, అన్సారుల్లాహ్ జయీమ్.
(19) గౌ॥ బషారత్ మహమూద్ గారు, ఖాయిద్ మజ్లిస్ ఏజాలూన్.
(20) గౌ॥ షహనాజ్ అఖ్తర్ గారు సదర్ లజ్నా ఎజాలూన్.
(21) గౌ॥ బషీర్ బేగం గారు, లజ్నా సభ్యుల నాయకురాలు ఏజాలూన్.
(22) నాయిలా మహ్మూద్ సాహెబా, వాఖిపాయే నౌ.
(23)అజీజం ఫారాన్ అహ్మద్ మలిక్ గారు, వఖ్ఫే నౌ.

శంఖుస్థాపన చివరిలో హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు దుఆ చేయించారు. దుఆ తరువాత హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహు తాలా లజ్నా మార్క్‌లోకి చేరుకున్నారు. అక్కడ పిల్లలు దుఆలతో కూడ పద్యాలను చదివి వినిపించారు. హుజూర్ అన్వర్ అయ్యదల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ గారు పిల్లలందరికి చాకెట్లు ఇచ్చారు.

ఆ తరువాత హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా రిఫ్రెష్ మెంట్ ఏర్పాటు చేసిన ప్రాంగణంలోకి చేరుకున్నారు. రిఫ్రెష్ మెంట్ తరువాత నిర్వాహాక మరియు కార్యవర్గ సభ్యులు హుజూర్ అన్వర్‌తో ఫోటో దిగే భాగ్యమును పొందారు.

| **ఇమామ్ వాఖ్యములు** | "ముస్లిములు పవిత్ర ఖుర్ఆన్‌ను సంపూర్ణముగా ఆచరించనంత వరకు వారెలాంటి అభివృద్ధి సాధించరు" (మల్ఫూజాత్ సంపుటి 4 పుట 379) |
|---|---|

**SUFI AHMAD Sb. Jama'at Ahmadiyya Penugonda, Dist: West Godawari (Andhra Pradesh)**

**నూరుల్ ఇస్లాం శాఖ:**
**అహ్మదియ్య ముస్లిం జమాఅత్‌ను గూర్చి సరైన వివరాలు తెలుసుకోవడం కోసం మీరు ఈ క్రింది టోల్ ఫ్రీ నెంబర్‌ను సంప్రదించగలరు.**
**టోల్ ఫ్రీ నెంబర్: 1800 103 2131**
**సంప్రదించు సమయం: ప్రతిరోజు ఉదయం 08:30 నుండి రాత్రి 10:00 వరకు. (ప్రతి శుక్రవారం సెలవు).**

(2వ పేజి తరువాత) కావున సర్వ ధర్మాల ఉపన్యాసకులు, సంఘ సంస్కర్తలు ఒకచోట ఏకమై తమ సత్యధర్మ విశిష్టతలను పై ప్రశ్నల పరిదిలో వివరించాలి. తద్వారా ఏ ధర్మము వాస్తవముగా ఈశ్వరుని అనుగ్రహంను కల్గియున్నదో బహిర్గతమగును. ఈ ఉద్దేశముతోనే ఈ సభను నిర్వహించడం జరుగుతుంది. ఈ సభలో ఒక ధర్మము వారు మరో ధర్మమును విమర్శించరాదు. కావున ప్రతి ధార్మిక ఉపన్యాసున్ని కోరునది ఏమనగా, ఈ ప్రయత్నంలో మాకు సహకరించగలరు. తమ ధర్మ విశిష్టతలను చాటుటకై నిర్ణీత సమయాలలో రాగలరు. అనైతికంగా హద్దులు మీరి ప్రవర్తించడం జరగదని నేను హామి ఇస్తున్నాను. ప్రేమాభిమానాల మధ్య ఈ సభ జరుగును. కావున అన్ని ధర్మాల ఉపన్యాసకులు తమ ధర్మ సత్యతను బహిర్గత పర్చుట తమ కర్తవ్యమని గుర్తించాలి. ఈ మహా సభ ద్వారాసత్య దర్మమును బహిర్గత పర్చుటకు ఈశ్వరుడు ఒక సువర్ణ అవకాశమును కల్పించినాడు. ఇలాంటి అవకాశాలు ఎల్లప్పుడు లబించవు, మానవుని ఆధీనములోను ఉండవు. కావున సత్యధర్మ అనుచరులు మానవులకు తమ ధర్మ సత్యతను తెల్పి, వారి పట్ల సానుభూతి చూపించే ఈ మహా అవకాశాన్ని వదులుకుంటారని నేను భావించడం లేదు. ఒక ప్రాణాంతకరమైన వ్యాధిలో చిక్కుకున్న వారికి తమ మందులతో స్వస్థత లభిస్తుందని విశ్వసించువారు, మానవాళికి మేలు చేయువారమని ప్రకటించు కొనువారిని వ్యాధిగ్రస్తుల చికిత్స కోసం ఆహ్వానించినప్పుడు వెనుకడుగు వేయుదురని నేను ఊహించలేను. ఏ ధర్మము సత్యాలతో, సత్య నిదర్శనాలతో నిండి యున్నదో నిర్ధారణ కావలని నా హృదయము తహతహ లాడుచున్నది. దానిని బహిర్గత పర్చుటకు నా వద్ద పదాలు లేవు. ధర్మ పండితులు, ఆధ్యాత్మిక ఉపదేశకులపై నాకు ఎలాంటి అధికారము లేదు. కాని సత్యాన్ని బహిర్గత మొనర్చాలనే కోరిక మాత్రమే నాకు కలదు. నేనిప్పుడు గౌరవ ముసల్మాను పండితులకు వారి దైవంపై ప్రమాణంగా కోరునది ఏమనగా వారు తమ ధర్మాన్ని, దైవ ధర్మముగా భావించినచో, ఏ ప్రవక్త అనుచరులము, అభిమానులమని ప్రకటించు కొనుచున్నారో వారి వైభవాన్ని చాటుటకై ఈ మహాసభలో తప్పక పాల్గొనాలి. అదే విధముగా నేను గౌరవ పాస్టర్లను సవినయంగా కోరునది ఏమనగా, వారు తమ ధర్మాన్ని సత్యమైనదని, మానవ మోక్షానికి మార్గమని భావించినచో ఈ గొప్ప అవకాశమును వినియోగించుకుంటూ, వారి గొప్ప పండితుడు ఒకరు తమ ధర్మ విశిష్టతలను తెలుపుటకు ఈ సభకు తప్పకుండా రావాలి. నేను ముసల్మానులతో ప్రమాణం చేసినట్లుగా గౌరవ క్రైస్తవ పండితులతో కూడ హజ్రత్ మసీహ్‌పై ప్రమాణం చేస్తున్నాని తెలుపుచున్నాను. ఆయనపై గల ప్రేమాభిమానాల, గౌరవంకై సవినయంగా విన్నవిస్తున్నాను. తమ వ్యక్తి గత గౌరవం కొరకు కాకున్నను తమ ధర్మ ఘనతను వినుటకైనను రావాలని ఆహ్వానిస్తున్నాము. అదే విధముగా మా సోదరులు, ఆర్య సమాజం వారిని పవిత్ర వేదాలను వివరించిన పరమేశ్వరునిపై ప్రమాణం చేస్తూ విన్నవించునది ఏమనగా, తమ సమాజపు పండితులు ఈ సమావేశంలో పాల్గొని వేదాల సౌందర్యాన్ని వివరించాలి. అలాగే సనాతన ధర్మం వారిని కూడ కోరుచున్నాను. ఈ కర పత్రముతో ప్రజలకు లాభమేమనగా, ఈ ధర్మాలన్నింటిలో ఎవరికైతే వాస్తవముగా తమ దైవం పట్ల గౌరవం, చింతన కలదో వారు ఈ ప్రకటన తరువాత వెనుకడుగు వేసినచో అట్టి వారు స్వయంగా తమ ధర్మసత్యాన్ని తిరస్కరించిన వారగుదురు.

ప్రచురణ కర్త, ప్రముఖ స్వామి శివగన్ చందర్, మహతషు ధర్మము ఉపదేశకులు, లాహోర్.

(అల్ ఫజల్ జులై5, 1952, పుట 5-7)

వివిధ ధర్మాల ప్రతినిధులు

ఈ కర పత్రములో క్రింద పేర్కొనబడిన వివిధ ధర్మ ప్రతి నిధులు 17 మంది ఈ సభలో పాల్గొన్నారు.

1) హజ్రత్ మిర్జా గులాం అహ్మద్, ఖాదియాన్ వాసులు. (అ) ఇస్లాం ప్రతినిధి.

2) మౌల్వీ ముహమ్మద్ హుస్సేన్ బటాల్వీ (ఇస్లాం ప్రతినిధి).

3) మౌల్వీ సనా ఉల్లాహ్ అమృతసర్ (ఇస్లాం ప్రతినిధి).

4) ముఫ్తీ ముహమ్మద్ అబ్దుల్లాహ్ టోంకి (ఇస్లాం ప్రతినిధి).

5) మౌల్వీ అబూయూసుఫ్ ముబారక్ అలీ (ఇస్లాం ప్రతినిధి).

6) ఈశ్వరీ ప్రసాద్ ( సనాతన ధర్మ ప్రతినిధి).

7) పండిత్ గోపి నాథ్ లాహోర్ సనాతన ధర్మ కార్యదర్శి. ( సనాతన ధర్మ ప్రతినిధి).

8) పండిత్ భాన్‌దత్ పంజాబ్ విశ్వవిద్యాలము పరీక్షాధికారి. (సనాతన ధర్మము).

9) రాయ్ బరువహ్ కన్‌టా ఫరీద్ కోట్ రాజోరి రాష్ట్ర ప్లీడర్. (థియోసాఫికల్ సంఘ ప్రతినిధి).

10) బాబూ భేజారామ్ చటర్జీ సాహెబ్ సుఖంర్. (ఆర్య సమాజ ప్రతినిధి).

11) మాస్టర్ దుర్గా ప్రసాద్. (ఆర్య సమాజ్).

12) పండిత్ గుర్ దాన్ థాస్. (ఫీథన్ కర్ ప్రతినిధి).

13) సర్దార్ జవహర్ సింగ్ ఎం.ఏ. ( సిక్కు ధర్మ ప్రతినిధి).

14) మాస్టర్ రామ్‌జీ దాస్. (హార్మోనికల్ సంఘ ప్రతినిధి).

15) లాల కాన్షీరామ్ లాహోర్ బ్రహ్మ సమాజ సెక్రటరి. (బ్రహ్మ సమాజ ప్రతినిధి)

16) మిస్టర్ జే మారీస్ బహదుర్ జర్నలిస్టు లాహోర్, (క్రైస్తవ ప్రతినిధి).

17) మిస్టర్ బహాదుర్ ఎబిసిన్ హై స్కూల్ మాజి ప్రధానోపాధ్యాయులు. (క్రైస్తవ ప్రతినిధి).

(తారీఖే అహ్మదియ్యత్ సంపుటి1, పుట 558)

తమ వ్యాసం విజయం సాధించునని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ముందుగానే భాష్యం చెప్పిరి:

స్వామి శివగన్ చంద్ర గారు సభకు సంభందించి కరపత్రము విడుదల చేయకముందే ఖాదియాన్ వచ్చి, తాను ఒక మహా సభ నిర్వహించాలని అనుకున్నట్లుగా, ఆ సభలో తమ ధర్మమును గూర్చి ఒక ప్రసంగము చేయాలని వారి(అ)ను వేడుకొనిరి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు ముందు తమ అనారోగ్యము వలన తిరస్కరించినను, స్వామి శివగన్ చంద్ర గారి విజ్ఞప్తి మేరకు తరువాత అంగీకరించిరి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం దైవాజ్ఞ లేనిదే ఏమి వ్రాయలేరు కావున, ఒక వైభవోపేతమైన వ్యాసాన్ని అందించాలని అల్లాహ్ తాలాతో దుఆ చేసినారు. దుఆ తరువాత తమలో ఒక గొప్ప ఆశయపు శక్తి తనలో గ్రహించి తనకు ఒక నూతన శక్తి వచ్చినదని పేర్కొనిరి. ఆ సమయంలో వారు విరోచనాలకు గురి అయినందు వలన, వారు ఆ బలహీన స్థితిలోనే పడుకొని వ్యాసం వ్రాయడం ప్రారంభించిరి. ఆ వ్యాసంను మరొక ప్రతిగా తయారు చేయువారు అంతే వేగంగా ప్రతులను తయారు చేయుచుండిరి. హుజూర్ గారు వ్యాసం పూర్తి చేసిన తరువాత అల్లాహ్ తాలాతో దుఆ చేసిరి. అల్లాహ్ తాలా నుండి "వ్యాసం విజయ వంతమైనదని" దైవవాణి అందినది. ఈ దైవ శుభవార్తను పొందగానే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం డిసంబర్ 21, 1896 న ఒక కరపత్రమును "సత్యాన్వేషకులకు ఒక శుభవార్త" అనే శీర్షికతో విడుదల చేస్తూ ఇట్లు పేర్కొనిరి.






EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9493113322
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: badartel001@gmail.com

REGISTERED WITH THE REGISTERAR OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817
Weekly BADAR Qadian బదర్ వార పత్రిక ఖాదియాన్
Distt: Gurdaspur (Pb.) INDIA Qadian - 143516
POSTAL REG NO GDP-38/2020-2022, Vol. 6. Thursday, 25 FEB 2021 Issue No. 08.

MANAGER
SHAIKH MUJAHID AHMAD
Mobile. : +91 99153 79255
e-mail:managerbadrqnd@gmail.com
website:www.akhbarbadarqadian.in
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.500/- (Per Issue: 9/- ) (WEIGHT: 20-50, grms / issue)

"లాహోర్ పట్టణ హాల్‌లో డిసంబర్ 26,27,28 1896న జరుగబోయే విశ్వవ్యాప్త సర్వ ధర్మ సమ్మేళనంలో పవిత్ర ఖుర్‌ఆన్ మహిమలు, విశిష్టతలతో కూడిన నా వ్యాసం చదువబడుతుంది. అది మానవ శక్తికి అతీతమైనది మరియు అల్లాహ్ సంకేతాలలో నుండి వెలువడిన ఒక సంకేతము. ఈ వ్యాసం కేవలం ఆయన సహకారంతోనే వ్రాయబడినది. ఇందులో పవిత్ర ఖుర్‌ఆన్ వైభవం, ఘనత పొందు పర్చబడినవి. వాటితో వాస్తవముగా ఇది అల్లాహ్ గ్రంధమేనని, ప్రకాశించే సూర్యుని వలే ఋజువవుతుంది. ఈ వ్యాసాన్ని ముదటి నుండి చివరి వరకు అనగా 5 ప్రశ్నలకు సమాధానలు శ్రద్ధగా విన్నవారిలో ఒక నూతన తేజస్సు వెలుగొందునని నా విశ్వాసము. అట్టి వారి చేతికి వైభవోపేతుడైన అల్లాహ్ ప్రవచనాల ఒక గొప్ప నిధి అందుతుంది. నా ఉపన్యాసము మానవ లోపాలు, తప్పిదాలకు అతీతమైనది. ఈ వ్యాసము వ్రాయుటకు కేవలం మానవ సానుభూతి నన్ను ప్రేరేపించినది. పవిత్ర ఖుర్‌ఆన్ ఘనత, వైభవాన్ని దర్శించి మా వ్యతిరేకులు అంధకారంను ప్రేమించి, తేజస్సును ద్వేషించుట ఎంత అన్యాయమో గ్రహించెదరు. సర్వజ్ఞానుడైన అల్లాహ్ దైవ వాణి ద్వారా ఈ వ్యాసం అన్ని వ్యాసాల కన్న ఉత్తమమైనదని, విజయం సాధించనని కూడ తెల్పినాడు. కావున ఈ మహా సభలో పాల్గొను ఇతర ధర్మాల వారు ఇందులో పేర్కొనబడిన సత్యపు, వివేక, విజ్ఞానపు కాంతిని గమనించి ఆశ్చర్య చకితులగుదురు. క్రైస్తవులు, ఆర్యులు, సనాతన ధర్మమునకు చెందిన వారు, ఇతర ధర్మాలకు చెందిన వారు మరెవరైన కూడ వారి గ్రంధాల నుండి ఇంతటి మహత్వాన్ని చూపలేక సిగ్గుతో తల దించుకొందురు. ఎందుకనగా సర్వశక్తి వంతుడైన అల్లాహ్ ఈ గ్రంధపు సత్యాన్ని బహిర్గతపర్చాలని సంకల్పించెను. నేను స్వప్నములో ఒక అదృశ్య హస్తము నా భవనముపై కొట్టుటను చూసినాను. ఫలితముగా ఆ భవనము నుండి ఒక కాంతి వెళ్ళి నలువైపుల వ్యాపించెను. ఆ కాంతి నా చేతులపై పడినప్పుడు నా వద్ద నిల్చున్న వారొకరు గట్టిగా **అల్లాహ్ అక్బర్ ఖరిబత్ ఖైబర్** అని అరిచిరి. ఈ స్వప్న అర్ధమేమనగా భవనమనగా నా హృదయం, ఇందులో పవిత్ర ఖుర్‌ఆన్ ప్రకాశపు శక్తి గలదు. ఖైబర్ అనగా అల్లాహ్ గాకుండ ఇతరులను ఆరాధిస్తూ, మానవునికి దైవ స్థానమును కల్పించిన సర్వ అసత్య ధర్మాలవారు. ఈ వ్యాసము నలువైపులకు వ్యాపించినపుడు అబద్ధ, అసత్య ధర్మాల నిజ స్వరూపము బయట పడునని మరియు పవిత్ర ఖుర్‌ఆన్ సత్యము క్రమముగా ప్రపంచ మంత విస్తరించునని నాకు తెలుపబడినది. మరల ఈ స్వప్నములోనే దైవ వాణి వైపు నాశ్రద్ధను మరల్చుతూ, ఈ దైవ వాణి అందినది. **" ఇన్నల్లాహ మ ఆక ఇన్నల్లాహ యఖూము ఐన మా కుమ్తా"** అనగా అల్లాహ్ నీతో ఉన్నాడు. నీవు నిలుచున్న చోటనే అల్లాహ్ నిలుచుండును. ఇది అల్లాహ్ సహాయములను తెలుపు సంకేతములు. ఇక నేను ఎక్కువగా వ్రాయదల్చుకోలేదు. కష్టమైనను భరించి లాహోరులో నిర్వహించ బడుచున్న మహా సభలో పాల్గొని, అందులో తెలుపబడే విషయాలను, విశదీకరించే అంశాలను వినుటకు హాజరు కావలెనని నేను ప్రతి ఒక్కరిని కోరుచున్నాను. వారి విశ్వసము, విజ్ఞానము వారు ఊహించని విధముగా వృద్ధి చెందునని, వారికి ప్రయోజనము తప్పక చేకూరునని నా దృఢ విశ్వాసం.

ఇట్లు
భవదీయుడు.
మిర్జా గులాం అహ్మద్ ఖాదియాన్.
ది॥ డిసెంబర్ 21, 1896.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి ఈ కర పత్రమును అత్యధికముగా ప్రచురించబడి, భారతదేశ మంతటా చేరవేయడమైనది.

**సభ కార్యక్రమ ప్రారంభము.**

డిసెంబర్ 26వ తేది 1896న 10 గంటలకు ఇస్లాం సేవ సమితి లాహోర్ హైస్కూలు ఆవరణలో సభ ప్రారంభమైనది. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి వ్యాసము రెండవ రోజు, ద్వితియ కార్య వేదికపై 1:30 నిమిషాలకు వినిపించ వలసినదిగా నిర్ణయించబడినది. అంతకు ముందు ఈశ్వరీ ప్రసాద్ గారు, మౌల్వీ ముహమ్మద్ హుస్సేన్ బటాల్వీ గారు, మౌల్వీ సనా ఉల్లాహ్ అమృత్‌సరి గారు మరియు బాబూ బేజారామ్ గారు, పండిత్ గురుధన్ దాస్ గారు ఉపన్యసించినారు. ఆ కాలంలో మౌల్వీ ముహమ్మద్ హుస్సేన్ గారు గొప్ప పండితులుగా మరియు మౌల్వీ సనా ఉల్లాహ్ అమృత్‌సరి గారు ఎదుగుతున్న పండితులుగా పరిగణించబడే వారు. అయిన కూడ మౌల్వీ ముహమ్మద్ హుస్సేన్ బటాల్వీ గారి ఉపన్యాసము మౌల్వీ సనా ఉల్లాహ్ అమృత్‌సరి ఉపన్యాసమునకు సరిసమానంగా కూడ లేకుండెను.

(తారీఖే అహ్మదియ్యత్ సంపుటి-1, పుట 561)

**హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వ్యాసము, శ్రోతల అమితానక్తి.**

పైన పేర్కొనబడినట్లు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వ్యాసము రెండవ రోజు ద్వితియ వేదికపై 1:30 నిమిషాలకు వినిపించవలసి యుండెను. ప్రజలలో వ్యతిరేకత ఉన్నా కూడ వారిలోని ఉత్సాహం వలన ప్రథమ వేదిక కార్యక్రమములో పాల్గొన్న వారందరు తమ తమ స్థానాలలోనే కూర్చొని యున్నారు. వేలాది శ్రోతలు నలువైపుల నుండి వచ్చినందున సభ ద్వితియ వేదిక కార్యక్రమము ప్రారభము కాక ముందే సభా ప్రాంగణ మంతయు నిండిపోయినది. వీరే గాకా పేరు ప్రఖ్యాతలు గల డాక్టర్లు, ఇంజనీర్లు, న్యాయ వాదులు మె॥ వారు స్థలం లేక నిలబడి యుండిరి. హజ్రత్ మౌల్వీ అబ్దుల్ కరీం వంటి గొప్ప వక్త, తన గంభీర స్వరముతో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వ్యాసమును చదివి వినిపించసాగిరి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు దైవ సహాయంతో ఈ వ్యాసంను వ్రాయడం. మౌలానా అబ్దుల్ కరీం గారిలాంటి గంభీర స్వరము గలవారు ఈ వ్యాసంను చదివి వినిపించడం, వేలాది మంది జనులు ఈ సభలో పాల్గొనడంను చూస్తుంటే దైవకాంతి ప్రభావంతో వారందరు సభకు హాజరైనట్లు తలపిస్తుంది. అంతేగాకా ఒక రహస్య హస్తము తన గురుత్వాకర్షణ శక్తి వలన ప్రతి ఒక్కరి హృదయాలను ఈ సభ వైపు లాగుకొచ్చినట్లు తలపించినది. ఆత్మ, మేధస్సు ఈ ఆధ్యాత్మిక ఆహారంతో సంతృప్తి చెందసాగాయి. ఒకవైపు వ్యాస నిర్ణయిత సమయం ముగిస్తుండగానే మౌలానా అబూ యూసూఫ్ ముహమ్మద్ ముబారక్ అలి సియాల్‌కోట్ తమ సమయాన్ని కూడ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారికి ఇస్తున్నట్లుగా ప్రకటించిరి. దాంతో ప్రజలు ఆనందోత్సావాలలో మునిగిపోయిరి. ప్రాంగణమంతయు చప్పట్లతో మారు మ్రోగినది. ఇలా ప్రతి ఒక్కరు వివేక, విజ్ఞాన సపంధను పొందుటలో లీనమైనారు. మరల సమయం ముగిస్తుండగా వ్యాసం పూర్తి కాకముందే సభను ముగించరాదని నలువైపుల నుండి ప్రజలు కోరడంతో నిర్వాహకులు సమయాన్ని పెంచడం జరిగినది. ఫలితముగా ప్రజలు చప్పట్లతో తమ సంతోషాన్ని వ్యక్తపర్చుతూ నిర్విరామంగా నాలుగు గంటల పాటు సాగిన ప్రసంగాన్ని ఎంతో శ్రద్ధతో సాయంత్రం 5:30 ని॥ వరకు విన్నారు. శ్రోతలు ఎంతగా లీనమైనరనగా 5 ప్రశ్నలకు సమాధానం చదివి వినిపించారని భావించసాగిరి. కాని హజ్రత్ అబ్దుల్ కరీం గారు ప్రియమైన శ్రోతలారా! ఇప్పటివరకు మీరు విన్నదంతయూ మెదటి ప్రశ్న యొక్క సమాదానమే, ఇంకా నాలుగు ప్రశ్నలకు సమాధానాలు ఉన్నాయని ప్రకటించగానే, శ్రోతలందరు ముక్త కంఠంతో నాలుగు ప్రశ్నల సమాధానాలు మిగిలినందున సభను మరో రోజు పొడిగించ వలెనని కోరడం ప్రారంభించిరి. వారి కోరికను మన్నించి సభ నిర్వాహకులు మరో రోజు పొడిగిస్తున్నట్లు ప్రకటించడం జరిగినది. ప్రజలు వారి ప్రకటణను స్వాగతిస్తు సంతోషాన్ని జరుపుకొనిరి.

(తారీఖే అహ్మదియ్యత్ సంపుటి-1, పుట 562)

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz